నిఖార్సయిన వార్తకు నిజరూపం

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

నేటిధాత్రి®

TELUGU DAILY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

గురువారం 22-08-2024 పేజీలు : 8 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 121 రూ॥ 6.00

ఎక్స్‌క్లూసివ్
నేటిధాత్రి
exclusive
సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణంలో అంకురార్పణ
భారీ నీటి పారుదల ప్రాజెక్టులతో సాగు భరోసా

రుణం తీర్చి.. బారం దించి!

రైతు సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం!

రైతు శ్రేయస్సే కాంగ్రెస్ విధానం

చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

- కొత్త వంగడాల సృష్టితో ఆహార భద్రత.
- ఆనాడు దేశమంతా రుణం తీర్చిన ఘనత కాంగ్రెస్ దే!
- పదేళ్ల తర్వాత మళ్ళీ రుణం తీర్చింది కాంగ్రెస్సే!
- సాధ్యం కాదన్న వారి కళ్లు తెరిపించి రుణమాఫీ చేసింది కాంగ్రెస్ పార్టీ.

సాగు రంగ విస్తరణ కాంగ్రెస్ ఆచరణ

పది నెలల్లో రుణ విముక్తి చేసి మాట నిలబెట్టుకున్నది కాంగ్రెస్ పార్టీ.

- రుణమాఫీ మీద మాట తప్పిన బీఆర్ఎస్.
- పదేళ్లుగా రుణం తీర్చక మోసం చేసింది కేసీఆర్.
- కారు పార్టీ కల్లబొల్లి మాటలకు చెల్లు చీటి.
- రైతు రుణం తీరదని ఎద్దేవా చేసింది కారుపార్టీ.
- చిత్తశుద్ధి అంటే ఇలా వుంటుంది.
- ఎగ్గొట్టిన వారికి కంటకింపుగా మారింది.
- రైతు రుణం తీరడంతో దిక్కుతోచక బీఆర్ఎస్ గాయి గాయి చేస్తోంది.
- అంకెల గారడి ముందు పెట్టి లెక్కల తొండి మొదలుపెట్టింది.
- రుణమాఫీ సంబరాలను చూసి కుళ్లుకుంటోంది.
- రైతు రుణం తీరడాన్ని చూసిసహించలేకపోతోంది.
- చరిత్ర హీనులుగా మిగిలిపోతామని బీఆర్ఎస్‌కు భయం పట్టుకున్నది.

హైదరాబాద్,నేటిధాత్రి:

తెలంగాణ వ్యాప్తంగా రైతులు సంబరాలు చేసుకుంటున్నారు. సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తీరిన రుణంతో ఆనంద పడుతున్నారు. పదేళ్ల కల నెరవేరి, నెత్తిమీద బరువు దిగిపోయింది. 2014 ఎన్నికల్లో లక్ష రూపాయల రుణమాఫీచేస్తామని చెప్పి, బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేసింది. 2018 ముందుస్తు ఎన్నికల్లో ఎలాగైనా రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురౌతుందని గ్రహించి, ఉన్న ఫలంగా రైతు బందు ప్రకటించింది. లక్ష రుణమాఫీ చేస్తామని రెండోసారి ప్రకటించడంతో మరోసారి బిఆర్ఎస్‌ను రైతులు నమ్మారు. కాని మరో ఐదేళ్లు గడిచినా కేసిఆర్ రుణమాఫీ చేస్తామని ప్రజలను మరోసారి మభ్యపెట్టారు. రైతులను నుంచి తీవ్ర ఒత్తిడి రావడంతో నాలుగు దఫాలుగా రుణమాఫీ అంటూ మరోసారి రైతుల చెవుల్లో గులాబీ పూలు పెట్టారు. అప్పుడే రైతులు నిర్ణయం తీసుకున్నారు. బిఆర్ఎస్‌కు బుద్ది చెబితే తప్ప రైతులు ప్రయోజనాలు నెరవేరవని గట్టిగా అనుకున్నారు. ఇదే సమయంలో తాము అధికారంలోకి వస్తే రైతుల నెత్తిన వేలాడుతున్న రెండు లక్షల రుణమాఫ బరువు ఏక కాలంలో తీర్చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు మాట ఇచ్చారు. ఇచ్చినట్లుగానే రైతులను రుణ విముక్తి చేశారు. నిజానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు రుణమాఫీ చేయాలని బలంగా అనుకున్నారు. కాని పరిస్దితులు అనుకూలించలేదు. అదే సమయంలో రైతులకు రైతు భరోసా వేయాల్సివచ్చింది. దాంతో కొంత ఆలస్యమైంది. ఇంతలో ఇతర ఆరు గ్యారెంటీల అమలుకు కూడా శ్రీకారం చుట్టాల్సివచ్చింది. వాటిలో కొన్నింటిని పూర్తి చేశారు. ముఖ్యంగా మహిళలకు వాగ్దానం చేసినట్లుగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారు. 90 రోజుల్లో రైతు రుణమాఫీ పూర్తి చేస్తామని రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. అయితే ఇంతలో పార్లమెంటు ఎన్నికలు వచ్చాయి.

ఆ సమయంలో కూడా బిఆర్ఎస్ రాజకీయం చేయాలని చూసింది. రాష్ట్ర ప్రభుత్వంరుణమాఫీ చేయదంటూ దుష్ప్రచారం మొదలు పెట్టారు. బిఆర్ఎస్ మాటలు నమ్మొద్దు. నేను మాట ఇచ్చానంటే ఎట్టిపరిస్ధితుల్లోనూ రుణమాఫీ చేసి తీరుతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తిని ప్రజలు విశ్వసించారు. కాకపోతే రుణమాఫీ చేయలేరన్న నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీ అవాకులూ చెవాకులూ పేలుతూ వచ్చింది. ఆఖరుకు కేసిఆర్ కూడా రుణమాఫీ మీద మాట్లాడకూడని మాటలు మాట్లాడారు. దాంతో పదేళ్లుగా రుణమాఫీ చేస్తామని మభ్యపెట్టిన కేసిఆర్ మాటలను పార్లమెంటు ఎన్నికల్లో ఎవరూ నమ్మలేదు. అందుకే బిఆర్ఎస్‌ను ప్రజలు సున్నా చుట్టేశారు.

సరిగ్గా పార్లమెంటు ఎన్నికల వేళ ఆగష్టు 15లోగా రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శపథం చేశారు. చెప్పినట్లుగానే ఆగష్టు 15నాడు పూర్తిగా రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేశారు.

ఒకపెద్ద కార్యక్రమం తీసుకున్నప్పుడు రుణమాఫీలో అక్కడక్కడా చిన్న చిన్న అవాంతరాలు ఎదురౌతుంటాయి. అలాంటి అవాంతరాలు ఎదురుకావడానికి ప్రధాన కారణం గత ప్రభుత్వం. గత ప్రభుత్వం తెచ్చిన దరణి మూలంగా అనేక సమస్యలు ఎదురయ్యాయి. అనేక మంది రైతుల మధ్య ధరణి చిచ్చుపెట్టింది. కొత్త భూవిదానం పేరుతో తెచ్చిన ధరణి తప్పుల తడక మూలంగానే ఈ రుణమాఫీలో సమస్యలు ఎదురయ్యాయే గాని లేకుంటే పూర్తి స్ధాయిలో ఏక కాలంలో జరిగిపోయేవి. ప్రస్తుతం మూడు వాయిదాల్లో పూర్తి చేసిన రుణమంతా ఏక కాలంలోనే చేశారు. కాని బిఆర్ఎస్‌కు దానిపై అవగాహన లేక కాదు, రైతులను గందరగోళానికి గురి చేయాలని చూశారు. కాని ప్రజలు బిఆర్ఎస్‌ను అసలే నమ్మలేదు. ఒకసారి లక్షరూపాయల రుణమాఫీ చేశారు. కాని లక్షను నాలుగు వాయిదాల్లో పూర్తి చేయలేదు. లక్ష లోపు రుణాలున్న రైతులను ముందుగా ఎంపిక చేసి వారందరికీ ఏక కాలంలో పూర్తి చేశారు. వారిని రుణవిముక్తి చేశారు. అంటే ఏక కాలంలో లక్ష రుణాలున్న రైతులందరికీ ఉపశమనం కలిగింది. తర్వాత లక్షన్నర రుణమున్న రైతులకు పూర్తి స్ధాయిలో రుణం మాఫీ అయ్యింది. అంతే కాని లక్షన్నర వున్న రైతులకు వాయిదాల పద్దతిలో రుణమాఫీ చేయలేదు. ఒకసారి లక్ష,తర్వాత యాభై వేలు రుణమాఫీ చేయలేదు. ఒకే సారి లక్ష రూపాయలు అప్పు వున్న రైతులకు ఎలా రుణమాఫీ చేశారో, లక్షన్నర బాకీ వున్న రైతులను కూడా ఏక కాలంలో రుణవిముక్తి చేశారు. ఆఖరుగా రెండు లక్షల రూపాయల రుణం వున్న రైతులను కూడా అదే తరహాలో ఒకే సారి రుణమాఫీ చేశారు. ఇక్కడ కూడా ఎలాంటి వాయిదాలకు తావులేకుండా పూర్తి చేశారు. సుమారు 31వేల కోట్ల రూపాయలు రుణమాఫీ కోసం కేటాయించారు. ఇలా ఏక కాలంలో ఇంత పెద్ద మొత్తంలో రైతు రుణమాఫీ చేసిన ప్రభుత్వాలు ప్రపంచంలోనే ఎక్కడా లేదు. ఇప్పటి వరకు ఎవరూ చేయలేదు. ఇంత పెద్ద బృహత్తరమైన కార్యక్రమంలో కొన్ని లోపాలు వుండడం సహజం. అయినా ప్రభుత్వం వారిని వదిలేస్తామని చెప్పడం లేదు. వారికి పూర్తి చేస్తామమని చెబుతూనే వున్నారు. కాని బిఆర్ఎస్‌కు ఆత్రం మొదలైంది. కనీసం ఇక్కడైనా గెలుద్దామని బిఆర్ఎస్ తొందరపడింది. కాని ఆ పార్టీ పప్పులుడికేలా లేవు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగానే పూర్తి స్థాయి రుణమాఫీకి కట్టుబడి వున్నామంటూ ప్రభుత్వం చెబుతూనే వుంది. కాని బిఆర్ఎస్ నేతలకు ఆ మాటలకు చెవికెక్కడం లేదు. కాని రైతులకు అర్ధమైంది. ఎవరైనా రుణమాఫీ జరగని రైతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. అందుకు కొంత సమయం గడవు కూడ ఇచ్చింది. ఇక్కడ మరో మాట కూడా చెప్పుకోవాలి. రెండు లక్షలకు పైగా వున్న రైతులకు కూడా రుణమాఫీ చేస్తామని తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అంటే తెలంగాణ రైతుల తల మీద ఎలాంటి రుణ బారం వుండకూడదన్న సంకల్పంతో వుంది. రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తోంది.

ఇలా రుణమాఫీ గతంలో 2004లో అప్పటి కేంద్ర ప్రభుత్వం ఏక కాలంలో దేశమంతా రుణమాఫీ చేసింది.

ఆ సమయంలో ఉమ్మడి రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీయే అధికారంలో వుంది. ఆ రోజుల్లో కూడా లక్ష రూపాయల వరకు వున్న రైతుల రుణమాఫీ జరిగిపోయింది. ఆ తర్వాత 2014లో కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినా రైతుల సంక్షేమం ఏనాడు పట్టలేదు. రైతుల రుణమాఫీ గురించి మూడు ఎన్నికల్లోనూ పట్టించుకోలేదు. అసలు బిజేపికి రైతు రక్షణ మీద దృష్టి లేదు. రైతు సంరక్షణమీద చిత్తశుద్ది లేదు. పదేళ్లపాటు తెలంగాణలో పాలన చేసిన బిఆర్ఎస్ ఇచ్చిన ఏ ఒక్కహామీని పూర్తి చేయలేదు. పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పక్కన పడేసింది. తన మార్కు పాలన కోసం తపించిన కేసిఆర్ ఎత్తిపోతలను ముందేసుకున్నాడు. కాళేశ్వరం లాంటి ప్రాజెక్టుల కోసం లక్షల కోట్లు నీళ్లలోపోశారు. 2014 అధికారంలోకి రాగానే లక్ష ఉద్యోగాలిస్తామన్నారు. ఉద్యమ కాలం లో ఇంటికో ఉద్యోగం కూడా ఇస్తామని కేసిఆర్ మాయ మాటలు చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లను అగ్గిపెట్టెలతో పోల్చి, రెండు పడకల ఇండ్లు ఇస్తామని ఒక్క ఇల్లు కూడా కట్టకుండా ప్రజలను నిండా ముంచారు. ఆఖరుకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి చేతులెత్తేశారు. రేవంత్ రెడ్డి సర్కారు ఎట్టిపరిస్ధితుల్లోనూ రెండు లక్షల రుణమాఫీ సాధ్యం కాదంటూ సన్నాయి నొక్కులు నొక్కారు. హరీష్‌రావు ఏకంగా సవాల్ కూడా చేశారు. ఇప్పుడు రుణమాఫీ పూర్తయినందును రాజీనామా చేయమని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుండడంతో తప్పించుకొని, తన మాటలన వక్రీకరిస్తున్నారంటూ కొత్త పల్లవి అందుకున్నాడు. తప్పించుకు నేందుకు దారులు వెతుక్కుంటున్నాడు. పైగా రుణమాఫీని తప్పు పడుతున్నారు. కృత్రిమ ఉద్యమాన్ని లేపి రైతులను ఎగదోసే కార్యక్రమం పెట్టుకున్నారు. పదేళ్ల పాటు ఇచ్చిన హామీని అమలు చేయని బిఆర్ఎస్‌కు రుణమాఫీ మీద ప్రశ్నించే హక్కులేదు. రైతు సంక్షేమం కాంక్షించే కాంగ్రెస్‌ను నిలదీసే అవకాశం బిఆర్ఎస్ అసలేలేదు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

నిష్పక్షపాతమైన వార్తల నిజరూపం
20 YEARS ANNIVERSARY
నేటిధాత్రి®
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

గురువారం 22-08-2024 పేజీలు : 8 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 121 రూ॥ 6.00

తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు
కసరత్తు ప్రారంభం

గ్రామపంచాయతీ కార్యాలయము

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణలో పంచాయతీ ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఓటరు జాబితా తయారీకి రాష్ట్ర ఎన్నికల సంఘం బుధవారం షెడ్యూల్ విడుదల చేసింది. సెప్టెంబర్ 6న వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించనున్నారు. ఈ జాబితాపై సెప్టెంబర్ 7 నుంచి 13వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నారు. 9, 10 తేదీల్లో రాజకీయ పార్టీల నుంచి సూచనలు, సలహాలు స్వీకరిస్తారు. సెప్టెంబర్ 21న వార్డుల వారీగా తుది జాబితా ప్రచురించనున్నారు. ఈ మేరకు ఓటరు జాబితా తయారీపై ఈ నెల 29న కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనుంది.



ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత్‌దాస్‌కు
ఉత్తమ ర్యాంక్

సత్తాకు ఇది నిదర్శనమని...
అభినందించిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
ప్రపంచంలో అత్యుత్తమ కేంద్ర బ్యాంకర్‌గా వరుసగా రెండోసారి ఎంపికైన

7 లో

ఆదానీకి దాసోహమన్న
మోడీ ప్రభుత్వం

- ఆదానీకి అనుకూలంగా ప్రభుత్వ నిర్ణయాలు
- ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్న మోడీ
- నిరసనగా 22న కాంగ్రెస్ ఆందోళనలు: మధుయాష్కీ

7 లో

హైదరాబాద్,నేటిధాత్రి:
ఆదానీ మోడీ బంధానికి నిరసనగా కాంగ్రెస్ నేడు ధర్నాలకు పిలుపునిచ్చింది. వ్యాపారస్తుల మద్దతుతో మోడీ

కాశ్మీర్ ఎన్నికలపై బీజేపీ దృష్టి

కిషన్‌రెడ్డి, రాంబాధవ్‌లకు
ఎన్నికల బాధ్యతలు

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో పాటు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాం మాధవ్‌ను బీజేపీ అధిష్ఠానం జమ్మూకశ్మీర్ అసెంబ్లీ

కదనరంగంలోకి దిగుతున్న బీజేపీ గణం

హైదరాబాద్,నేటిధాత్రి:
కేంద్రంలో మూడోసారి అధికారం దక్కించుకున్నాక సంస్థాగత ఎన్నికలపై

7 లో

MONKEYPOX
(MPXV) TEST

చర్యలు అవసరం

- వేగంగా విస్తరిస్తున్న మంకీపాక్స్
- దేశంలో ముందస్తు చర్యలకు దిగిన కేంద్రం
- కరోనా అంత ప్రమాదకారి కాదన్న ఆరోగ్య సంస్థ

8 లో

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
మంకీపాక్స్ వేగంగా వ్యాపిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా వైరస్ ప్రబలుతోంది. పొరుగుదేశాల్లోనూ కేసులు నమోదవడంతో... కేంద్రం మరింత అప్రమత్తమైంది. దాయాది దేశం

పారదర్శకంగా..వేగంగా భూసేకరణ

హైదరాబాద్,నేటిధాత్రి:
రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) కోసం భూసేకరణను పారదర్శకంగా, వేగంగా చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రగతిపై కలెక్టర్లు ఏం చేస్తున్నారు.. పనుల పురోగతి ఏంటనే దానిపై రోజువారీ సమీక్ష చేయాలని ముఖ్యమంత్రి ఉన్నతాధికారులను ఆదేశించారు. భూ సేకరణ, ఇతర విషయాలపై ఎప్పటికప్పుడు తాజా సమాచారం తనకు అందజేయా లన్నారు. ఆర్ఆర్ఆర్ ప్రగతిపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణ, పనులకు సంబంధించిన వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. భూ సేకరణ వేగం పెరగాలని, ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలోని కలెక్టర్లు ఈ రహదారి విషయంలో రోజు వారీగా ఏం చేశారు..? ఏం పురోగతి సాధించారు..? దక్షిణ భాగంలో భూ సేకరణ ప్రక్రియ ప్రారంభం,ఇతర అంశాలపై ఆయా

8 లో

- ఏరోజుకారోజు...వివరాలు అందించాలి
- దక్షిణ ప్రాంతంలో భూసేకరణకు దిగాలి
- ఫ్యూచర్ సిటీకి రేడియల్ రోడ్లు తదితర పనులపై ఆరా
- ట్రిపుల్ ఆర్‌పై సమీక్షలో సీఎం రేవంత్ సూచనలు

నాకు సొంత ఫామ్‌హౌజ్‌లు లేవు

జన్వాడ ఫామ్‌హౌస్ లీజు మాత్రమే

- అది అక్రమమైతే దగ్గరుండి కూల్చేయిస్తా
- మంత్రుల ఫామ్ హౌజ్‌ల నుంచే కూల్చివేతలు సాగాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్ డిమాండ్

హైదరాబాద్,నేటిధాత్రి:
జన్వాడ ఫామ్ హౌస్ అక్రమంగా ఉంటే కూల్చేందుకు తనకు ఎలాంటి అభ్యంతరం లేదని, అది కేవలం తాను లీజుకు మాత్రమే తీసుకున్నానని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. కూల్చివేస్తారంటూ జరుగుతున్న ప్రచారంపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం హైదరాబాద్‌లో స్పందించారు. తన పేరుతో ఫామ్ హౌస్ లేదని ఆయన స్పష్టం చేశారు. తన మిత్రుడికి చెందిన ఫామ్ హౌస్‌ను తాను లీజుకు

8 లో

జన్వాడ ఫామ్‌హౌజ్ కూల్చివేతపై స్టే నిరాకరణ

కూల్చివేతలపై హైడ్రా పరిధిని ప్రశ్నించిన హైకోర్టు

హైదరాబాద్,నేటిధాత్రి:
జన్వాడ ఫాంహౌస్ కూల్చొద్దంటూ ప్రదీప్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఫాంహౌస్ కూల్చివేయకుండా స్టే ఇవ్వడానికి నిరాకరించిన ఉన్నత న్యాయస్థానం.. నిబంధనల ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించింది. వాదనల సందర్భంగా హైడ్రాకు ఉన్న పరిధి గురించి చెప్పాలని ఏఏజీ ధర్మాసనం సూచించింది. హైడ్రా

8 లో

జన్వాడ ఫామ్‌హౌజ్ నీది కాకుంటే
యాగీ ఎందుకు చేశావ్

- పేదల ఇళ్లను కాదు..దొరబాబుల ఇళ్లను హైడ్రా కూల్చాలి
- పార్టీలోకి ఎవరు వచ్చినా చేర్చుకుంటామన్న బండి

7 లో

ఇందిరమ్మ రాజ్యం
పేదోళ్ల రాజ్యం

- భక్తరామదాసు ధ్యానమందిరం ప్రారంభోత్సవం
- పర్యాటకంగా నేలకొండపల్లి అభివృద్ధి: మంత్రి

ఖమ్మం,నేటిధాత్రి:
నేలకొండపల్లిని ప్రముఖ పర్యాటకంగా అభివృద్ధి చేయాలన్నదే తమ లక్ష్యమని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

8 లో

ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా
టీ సేఫ్ యాప్

మహిళల్లో ఉన్న అభద్రత భావాన్ని
పోగొట్టేలా ప్రత్యేక చర్యలు
చేపడుతాం : మంత్రి సీతక్క

8 లో

హైదరాబాద్,నేటిధాత్రి:
మహిళల్లో ఉన్న అభద్రత భావాన్ని పోగొట్టేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మంత్రి సీతక్క

రైతన్న మీ స్థైర్యం కోల్పోవద్దు

బీఆర్ఎస్ ఉన్నంతకాలం రైతులకు అండగా ఉంటుంది

- రూ.2 లక్షల రుణమాఫీ హామీ బూటకం
- రుణమాఫీపేరుతో రైతులకు కుచ్చు టోపీ
- ప్రభుత్వం అర్ధసత్యాలు, అసత్యాలను చెబుతోంది
- మంత్రుల మాటల్లోనే పొంతన లేకుండా పోయింది
- ప్రభుత్వ తీరుకు నిరసనగా నేడు మండల కేంద్రాల్లో ధర్నాలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పిలుపు

హైదరాబాద్,నేటిధాత్రి:
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ హామీ బూటకమని.. రుణమాఫీ మొత్తం దగా, మోసమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం చెబుతున్నవి

7 లో

రేవంత్ పాప పరిహారం కోసం ప్రార్థిస్తా

- రుణమాఫీ పేరుతో దేవుళ్లపై ఒట్టేసుకున్న సీఎం
- యాదాద్రిలో ప్రత్యేక పూజలు చేయిస్తానన్న హరీష్ రావు

హైదరాబాద్,నేటిధాత్రి:
సీఎం రేవంత్ రెడ్డి చేసిన పాపం ప్రజలకు శాపం కాకుండా చూసి రక్షించాలని యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని ప్రార్థిస్తామని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పాప పరిహారం కోసం, తెలంగాణ ప్రజల శ్రేయస్సు కోసం గురువారం యాదాద్రి దేవాలయం దర్శించుకొని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకులతో కలిసి పూజలు చేయబోతు న్నామని ఆయన చెప్పారు. ఈ పాపాత్ముడైన ముఖ్యమంత్రిని క్షమించు, తెలంగాణ ప్రజలపై దయ ఉంచు అని యాదగిరి నరసింహస్వామిని వేడుకుంటామమని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఆగస్టు15 లోగా రైతులందరికి రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి యాదాద్రి లక్ష్మీ నర్సింహస్వామి మీద ఒట్టు పెట్టి మాట తప్పారు. రూ. 49 వేల కోట్ల వ్యవసాయ రుణాలు ఉన్నాయని డిసెంబర్ నెలలో చెప్పారు. కడుపు కట్టుకుంటే చాలు ఒక్క ఏడాదిలో రూ. 40 వేల కోట్ల రుణమాఫీ చేస్తానని జనవరిలో అన్నారు. కేబినెట్‌లో నిర్ణయించిన రూ. 31 వేల కోట్లు రుణమాఫీ చేస్తామని దేవుళ్ల మీద ఒట్లు పెట్టారు. మొన్నటి బ్జడెట్ కేటాయింపుల్లో రూ. 26 వేల కోట్లకు కుదించారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఆగస్టు15 నాడు రుణమాఫీ పూర్తయిందని చెప్పి రూ. 17 వేల కోట్లన్నారు. రుణమాఫీ చేశామని ముఖ్యమంత్రి చెబుతుంటే మరోవైపు మంత్రులు

7 లో

నిష్పక్షపాత వార్తల నిజరూపం
నేటిధాత్రి

జిల్లాల అనుబంధం

వాటర్ మెన్ మృతి

➤గ్రామపంచాయతీ నుండి 3 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన పంచాయతీ కార్యదర్శి పల్లె రజిత

చేర్యాల, నేటిధాత్రి:

చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో గత 15 సంవత్సరాలుగా వాటర్ మ్యాన్ గా పనిచేసినా వ్యక్తి దుబ్బాక చంద్రయ్య మరణించడం జరిగింది. పంచాయతీ కార్యదర్శి పల్లె రజిత పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 3000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లల మర్రి చిల్డ్రన్ పార్క్ ను ప్రారంభించిన మంత్రి జూపల్లి

PILLALAMARRI CHILDREN PARK
Sri. JUPALLY KRISHNA RAO Garu
Sri. YENNAM SRINIVAS REDDY Garu

మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి: మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని దొండలోనిపల్లి లో వందల సంవత్సరాల చరిత్ర కలిగిన అతి పురాతనమైన "పిల్ల మర్రి" లో చిల్డ్రన్స్ పార్క్ ను బుధవారం రోజు తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ మరియు టూరిజం శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి, జిల్లా ఎస్పీ శ్రీమతి డి జానకి, అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డిఎఫ్ఓ సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు, తహశీల్దార్ ఘన్సిరాం , టి పిసిసి ప్రదాన కార్యదర్శి వినోద్ కుమార్, డిసిసి సిరాజ్ ఖాద్రీ, కౌన్సిలర్స్ పాపారాయుడు, తిరుమల వెంకటేష్, మరియు ఫారెస్ట్ అధికారుల తదితరులు పాల్గొన్నారు.

పండుటాకులను కాపాడుకుందాం!

◆తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంగం అధ్యక్షుడు మోతె రాజలింగు



మంచిర్యాల, నేటిదాత్రి: ప్రస్తుత సమాజంలో వృద్ధులు కన్న బిడ్డల చేతుల్లోనే అనుభవించే ఆందోళనకరమైన ధోరణి నెలకొంది. కుటుంబ, సామాజిక, ఆర్థిక, ఆరోగ్య, భావోద్వేగ పరమైన సమస్యలు వృద్ధాప్యంలో మూకమ్మడిగా దాడి చేయడం వలన ఏకాకులుగా బలహీనులుగా మిగిలిపోతున్నారు. ఆస్తి వివాదాలు, బలవంతంగా ఆస్తులను బదిలీ చేయించుకోవడం, ఇంటి పనుల్లో వాడుకోవడం, తల్లిదండ్రులను ఆర్థికంగా ఆదుకోవడానికి నిరాకరించడం వంటి దుర్మార్గాలు సర్వసాధారణమయ్యాయి. నిస్సహాయులైన వృద్ధులను సూటి పోటీ మాటలతో వేధిస్తూ మానసికంగా, శారీరకంగా హింసిస్తున్న సంఘటనలు కోకొల్లలు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం, సమాజం గుర్తించాలి. సీనియర్ సిటిజన్ల హక్కులను పరిరక్షించడానికి విధివిధానాలను రూపొందించాలి. వృద్ధుల హక్కులపై అవగాహన, కుటుంబాలకు కౌన్సిలింగ్ సేవలు తదితర సామాజిక కార్యక్రమాలు పెరగాలి. నేటి సామాజిక వాతావరణం లో ప్రభుత్వం సీనియర్ సిటిజనులకు అండనిచ్చే మార్గాలను అన్వేషించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పెద్ద ఎత్తున ఓల్డ్ ఏజ్ హోమ్ లను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలి. వృద్ధుల్లోనూ మహిళలే ఎక్కువగా హేళనకు, అవమానాలకు, ఈసడింపులకు గురవుతున్నారు.

పోలీస్ అధికారులకు ఫిర్యాదు

తమ పిల్లలు తమను సరిగా చూడడం లేదని, తమ ఆస్తుల కోసం మానసికంగా వేదిస్తున్నారని ఫిర్యాదులు ఎక్కువైపోతున్నాయి. తమ దగ్గరున్న ఆస్తులను రాయించుకునే అంతవరకు బాగానే ఉండి, ఆ తరువాత వృద్ధ తల్లిదండ్రులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వారిని పట్టించుకోవడం లేదు. వృద్ధ తల్లిదండ్రులు పోలీసు అధికారులకు ఫిర్యాదు చేస్తే పలు సెక్షన్ల కింద వారు కేస్ నమోదు చేస్తారు.

ఆర్డీవో అధ్యక్షతన ట్రిబ్యునల్

తల్లిదండ్రులు, వృద్ధులు, వయోవృద్ధులను వారి కుటుంబాలు, పిల్లలు నిర్లక్ష్యం చేయడం, శారీరక ఆర్థిక మద్దతు ఇవ్వకపోవడం చేస్తే తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమ చట్టం 2007 కింద తల్లిదండ్రుల వృద్ధుల సంరక్షణ, రక్షణ ఆయ కుటుంబ సభ్యులు బాధ్యత వహించాల్సి ఉంటుంది. సంరక్షణ, రక్షణ విషయంలో తల్లిదండ్రులు, వృద్ధులు, వయోవృద్ధులు నిర్లక్ష్యం గావించబడితే పోలీసు అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు. ఆ పిర్యాదును సంబంధిత అధికారులకు పంపిస్తారు. ఆరోపణలపై ప్రాథమిక ధ్రువీకరణ చేయడానికి, అవసరమైన చర్యలు తీసుకోవడానికి అధ్యక్షతన ట్రిబ్యునల్ ఏర్పాటు జరుగుతుంది

మూడు నెలలు జైలు శిక్ష

తల్లిదండ్రులు, వృద్ధులు, వయోవృద్ధులు సంరక్షణ లేదా రక్షణను నిర్లక్ష్యం చేస్తే ఆయా కుటుంబ సభ్యులకు తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ సంక్షేమ చట్టం 2007 ప్రకారం మూడు నెలలు జైలు శిక్ష లేదా 5 వేల జరిమానా విధిస్తారు.

తీసుకోవాల్సిన చర్యలు

వృద్ధుల సమస్యలను ప్రభుత్వాలు, సమాజం గుర్తించాలి. వారికి అవసరమైన విధి విధానాలను రూపొందించాలి. వారికి రక్షణ కల్పించాలి. ప్రభుత్వాలే ఓల్డ్ ఏజ్ హోమ్లను నిర్వహించాలి. వారి అర్హతను బట్టి ఉపాధి అవకాశాలను కూడా కల్పించాలి. వారి ఆరోగ్య రక్షణకు ప్రభుత్వాలు కృషి చేయాలి. కౌన్సిలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వృద్ధుల సమస్యలపై, అవగాహన కల్పించాలి కోరారు

సైబర్ నేరాలపై ,గంజాయి నిర్మూలన పై అవగాహన కార్యక్రమం

లక్షెట్టిపేట (మంచిర్యాల) నేటిధాత్రి: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై మరియు మాదక ద్రవ్యాల నిర్మూలన ఆవశ్యకత పై స్థానిక పోలీసు విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమ%శీ% నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లక్షెట్టిపేట టౌన్ ఎస్. ఐ సతీష్ విద్యార్థులతో మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ లలో అనుమానాస్పద ఫోన్ కాల్స్ మెసేజ్ లు లింకు లతో వచ్చే సందేశాలను అనుమతించ వద్దని చెప్పారు. సైబర్ నేరగాళ్లు నగదు బహుమతులు అని మభ్య పెట్టీ %శీజూ% అడగడం ద్వారా మన బ్యాంక్ ఖాతాల్లో ఉన్న డబ్బు అపహరిస్తారని తెలిపారు. పొరపాటున ఎవరైన సైబర్ నేరానికి గురైతే బాధితులు 1930 ట్రోల్ ఫ్రీ నంబర్ కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు వీలు అయినంత తొందరగా సమాచారం ఇస్తే బాధితుల డబ్బు ఫ్రీజ్ చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు అలాగే గంజాయి వాడకం, అమ్మకం నేరమని ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు. గంజాయి మత్తులో విచక్షణ రహిత%శీ%గా ఎవరైన ప్రవర్తిస్తే శాంతి భద్రతలో భాగంగా నాన్ బెయిలబుల్ కేసులు నమోదు అవుతాయని తెలిపారు గంజాయి నిర్మూలన ప్రచారంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేస్తమని ప్రకటించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా మహాత్మా సంతోష్ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ ద్వారా నేరాల కట్టడికి, గంజాయి నిర్మూలనకి పోలీస్ విభాగం వారితో సహకరిస్తూ సమాజ పరిరక్షణలో తొడ్పాడాలని సూచించారు. కార్యక్రమంలో లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

మాట ఇస్తే తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ

- ◆రుణమాఫీ పై కంగారు పడద్దని భరోసా ఇచ్చారు
- ◆రెండు లక్షల వరకు రుణమాఫీ చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే
- ◆చిన్న చిన్న టెక్నికల్ ప్రాబ్లం వల్ల జాప్యం జరుగుతుంది

హుజురాబాద్, నేటిధాత్రి:

హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్ మాట్లాడుతూ సాంకేతిక కారణాలవల్ల రుణమాఫీ ఆలస్యం జరిగిన రైతులకు రుణమాఫీ చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఆయన అన్నారు. 2 లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతులకు ఇప్పటికే విడతల వారీగా వారి వారి ఖాతాలలో డబ్బులు జమ చేశామని మరల రైతులు రుణాలు తీసుకునేందుకు అవకాశం ఇచ్చేలా తమ ప్రభుత్వం బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేశారని అన్నారు .కావాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని దీన్ని రైతులు గమనించాలని కోరారు గత పది ఏళ్లలో రైతులు రుణమాఫీ పేరిట ఆగమయ్యారని ఇప్పుడిప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీతో రైతులకు న్యాయం చేస్తుంటే దాని చూసి ఓర్వలేక బిఆర్ఎస్ పార్టీ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం లాగా లక్ష రుణమాఫీకి ఐదేళ్ల సమయం తీసుకోలేదని అధికారంలోకి వచ్చిన ఏడు నెలలలోనే ఇచ్చిన మాట తప్పకుండా రైతుల ఖాతాలో డబ్బులను జమ చేసిందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందవద్దని సంబంధిత క్లస్టర్ వ్యవసాయ శాఖ అధికారుల దగ్గరికి వెళ్లి పత్రాలను చూస్తే వారు పరిశీలించిన తర్వాత రుణమాఫీ అవుతుందని అన్నారు

ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా

ABVP
TELANGANA SOCIAL WELFARE RESIDENTIAL SCHOOL

తంగళ్ళపల్లి, నేటిధాత్రి:

తంగళ్ళపల్లి మండలం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో రాఖీ పండుగ పురస్కరించుకుని హాస్టల్ కు వచ్చిన విద్యార్థుల అన్నదమ్ములను రాఖీ కట్టని ఇవ్వకుండా పర్మిషన్ ఇవ్వలేని ప్రిన్సిపల్ లో వెంటనే సస్పెండ్ చేయాలని ధర్నా చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రిన్సిపాల్ హిందూ విద్యార్థుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మెయిన్ గేట్ కి తాళం వేసి ఎంత బ్రతిమిలాడిన పిల్లలను పంపించకుండా ఇబ్బందులకు గురి చేశారు దీంతో ఏమి చేయలేక విద్యార్థులు కిటికీ నుంచి వారి వారి అన్నదమ్ములకు రాఖీ కట్టడం జరిగిందని తెలంగాణలో ఎక్కడ లేని విధంగా ఇక్కడ నిబంధనలు పెట్టడం విద్యార్థుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని దేశవ్యాప్తంగా రాఖి పండుగ పురస్కరించుకొని ఎన్నో ప్రభుత్వాలు అనుమతులు ఇస్తుంటే విద్యార్థులు రాఖీ పండుగ చేసుకోకుండా అడ్డుకున్న ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సంఘటన కు బాధ్యులైన వారిని సస్పెండ్ చేయాలని లేనియెడల జిల్లా వ్యాప్తంగా అనేక విద్యార్థి ఉద్యమాలు తీవ్రతం చేస్తామని అలాగే రాబోయే పండుగలకు ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం ఇచ్చిన సెలవుల ప్రకారం విద్యార్థులను ఇంటికి పంపించాలని డిమాండ్ చేశారు ఇట్టి ధర్నా కార్యక్రమంలో ఏబీవీపీ. జిల్లా కన్వీనర్ ఆకెం నాగరాజు విభాగ్. లా పొరం కన్వీనర్ సామానపల్లి ప్రశాంత్ రాజు శ్రీనివాస్ ధనుష్ పవన్ విష్ణు రవీందర్ శివ సాయి తదితరులు పాల్గొన్నారు

బంద్ విజయవంతం

▶▶బంద్ కు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు

ఎల్లారెడ్డిపేట,నేటిధాత్రి:

ఎస్సీ, ఎస్టీలను వర్గీకరిస్తూ సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా దేశంలోని అన్ని ఎస్సి, ఎస్టి ఇచ్చిన పిలుపు మేరకు బంద్ ను ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టి సంఘాల నేతలు మాట్లాడుతూ వర్గీకరణ అనేది రాబోయే తరాలకు రిజర్వేషన్లు లేకుండా చేస్తుంది. అలాంటి వర్గీకరణ అనేది దేశంలోని ఎస్సి, ఎస్టి ప్రజలకు ప్రమాదకరమని, కేంద్ర ప్రభుత్వమైన బిజెపి రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో భాగమే వర్గీకరణ అంశం అని వాటిని తిప్పి కొట్టాల్సిన సమయం వచ్చిందని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్రంగా ప్రభావం చూపుతుందని అలాంటి నిర్ణయం సుప్రీంకోర్టు తీసుకోవడం చాలా హేయమైన చర్య అని అన్నారు. అలాగే భారత్ బంద్ కు సహకరించిన ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం లోని విద్యా సంస్థలు, వాణిజ్య వ్యాపార సంస్థలు , మరియు మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల రాజ్ కుమార్,రోడ్డ రామచంద్రం, జంగం మధు, లింగాల దాసు, పాటి దేవయ్య, ఎడ్ల సందీప్, రేసు జగన్, నీరటి భాను, జీడి శ్రీనివాస్, జీడి రవి, పెరుమాండ్ల రవి, సామల్ల దేవరాజ్, గడ్డం జితేందర్,పాశం హరీష్, గడ్డమీద సాయి చంద్, రేసు గణేష్ అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా మాలల బందు విజయవంతం

భూపాలపల్లి, నేటిధాత్రి:

ఎస్సీ వర్గీకరణ చేసుకునే వెసులుబాటును రాష్ట్రాలకు కల్పిస్తూ ఆగస్టు 1న దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఏడుగురి ధర్మాసనం ఇచ్చిన తీర్పును నిరూపిస్తూ కోర్టు నిర్ణయాలలో రాజకీయ జోక్యంను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఉన్న దళిత సంఘాలు భారత్ బంద్ పిలుపుమేరకు ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లాలో వాణిజ్య రంగాలు, విద్యాసంస్థలు,,ప్రైవేట్ ఆర్టీసీ కార్మిక సంఘాలు ప్రభుత్వ ప్రైవేటు యాజమాన్యాలు భారత్ బంద్ కు నిరసనగా భూపాలపల్లి బస్టాండులో బస్సులను నిలిపివేయడంమే కాకుండా స్వచ్ఛందంగా యజమాన్యాలు సహకరించి బంద్ చేయడం జరిగింది అనంతరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్ల ప్రభాకర్ మాట్లాడుతూ కాలం చెల్లిపోయినటువంటి ఎస్సీ వర్గీకరణ అంశాన్ని పదే పదే ముందుకు తీసుకువచ్చి కలిసి ఉన్న మాల మాదిగల మధ్య చిచ్చు పెడుతూ తమ రాజకీయ స్వలాభం కోసం అటు మోడీ ఇటు ఏపీ సీఎం చంద్రబాబునాయుడుతెర వెనుక ఆడుతున్న నాటకం ఆర్టికల్ 341 సవరించకుండా ఎస్సీ వర్గీకరణ చేయడం సాధ్యం కాదని ప్రభాకర్ తెలియజేశారు వర్గీకరణ పేరుతో ముందుగా రిజర్వేషన్ల కోత తద్వారా క్రీమ్ లేయర్ ద్వారా రిజర్వేషన్ కొత తద్వారా రిజర్వేషన్లను పూర్తిగా తీసివేయడం జరుగుతుంది అందుకుగాను మాల సోదరులారా అక్క చెల్లెలా రా అన్న తమ్ముల్లారా మొన్నటి వరకు ఏ రంగు జెండా కప్పుకున్నారో ఏ జెండా కింద పనిచేశారరో కానీ ఎస్సీ వర్గీకరణ పోరాటానికి మాలలంతా సిద్ధం కావాలని ఇచ్చిన వర్గీకరణను వెనుకకు తీసుకోకుంటే భారత్ బందులే కాదు దశల వారీగా ఉద్యమాలు చేపడతామని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్ల ప్రభాకర్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎక్స్ జెడ్పిటిసి జోగుల సమ్మన్న. మాజీ జిల్లా అధ్యక్షులు పసుల అశోక్. గుండాల సునీల్ చంద్ర తెలంగాణ మాల పోరాట సమితి. కొత్తపల్లి గోరి మండల అధ్యక్షులు పసుల రాకేష్. జిల్లా నాయకులు జిల్లా నాయకులు ముద్దమల్ల సమ్మయ్య తదితరులు పాల్గొనడం జరిగింది

జీవన హాస్పిటల్ డాక్టర్ ముందుగా పోలీసులకుపిర్యాదు చేయకుండా

మహిళకు అబార్షన్ ఎందుకు చేశారు

భద్రాచలం, నేటిధాత్రి:

తరువాత శిశువు ను భద్రాచలం బ్రిడ్జి క్రింద పడేసారు ఇది ముమ్మాటికీ బృన హత్యే ఈ బృన హత్యపై పోలీసు వారు విచారణ చేవట్టి ఇందుకు సహకరించిన అందరిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం లో ఈ రోజు ఐటీడీఏ ఆవరణలో జరిగిన సమావేశంలో జిల్లా మానవహక్కుల సంఘము ముత్తవరపు జానకిరామ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గోండ్వాన సంక్షేమ పరిషత్ అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ బాధిత మహిళా ను ప్రేమించి పెళ్లి చేసుకుంటాను అని నమ్మించి శారీరక సంబంధం పెట్టుకొని గర్భం దాల్చిన 6 నెలల గర్భిణీ మహిళకు బలవంతంగా టాబ్లెట్ మింగించి అనంతరం వారి కుటుంబ సభ్యులతో కలిసి బృన హత్య కు పాల్పడిన భద్రాచలం పట్టణంలో జీవన హాస్పిటల్ లో అబార్షన్ చేపించి న సంఘటన చాలా బాధాకరం ఒక మహిళను ఈ విదంగా ఒక ప్రేమహోన్మాది అలాగే కుటుంబ సభ్యులు హాస్పిటల్ సిబ్బంది హాస్పిటల్ యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అబార్షన్ కోసం వచ్చిన వారిపై జీవన హాస్పిటల్ వారు ఇది చట్టవ్యతిరేకమైన చర్య గా భావించి పోలీసు శాఖ అధికారులకు ఎందుకు పిర్యాదు చేయలేదు డబ్బు కోసం ఏదైనా చేస్తారా. అని ప్రశ్నించారు. అబార్షన్ చేసిన తరువాత కుటుంబ సభ్యులు అందరూ బాధిత మహిళను హాస్పిటల్ లోనే వదిలేసి వెళ్ళినప్పుడు బాధిత మహిళ దిక్కులేని ఒంటరిగా ఉండిపోయింది ఐన స్పదించలేని జీవన హాస్పిటల్ ఒక ప్రాణము పోయిన ఒక జీవం కాపాడం అని కేస్ నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నం చేసుకుంటున్న జీవన హాస్పిటల్ డాక్టర్ యాజమాన్యం గతంలో ను పోలీసు కేసుల్లో %ఖీ×=% లు ఉన్న ఇల్లిగల్ ఆపరేషన్ కార్యకలాపాలకు అడ్డాగా జీవన హాస్పిటల్ మారిన అనేక సందర్భలలో ఇలాంటి సంఘటనల విషయంలో ఆరోపణలు వస్తున్నాయి అని ప్రజలు ఆరోపిస్తున్నారు .ఏది ఏమైనా బాధితురాలకి న్యాయం జరిగేలా చూడాలని ఇలాంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా పోలీసు వారికి తెలియజేస్తూ ఈ సంఘటనపై క్షుణ్ణంగా చట్టపరమైన విచారణ జరిపి ఎంతటి వారినైనా ఈ బృణ హత్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం జిల్లా సీనియర్ సెక్రెటరీ దుర్గం నరేందర్ సెక్రటరీ కృష్ణ శ్రీనివాస్ వాల్మీకి పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు భద్రాచలం సిటీస్టెల్ జిమ్ క్రీడాకారుల ఎంపిక

భద్రాచలం, నేటిధాత్రి:

ఆగస్టు 31 మరియు సెప్టెంబర్ 1న రెండు రోజులపాటు హైదరాబాదులోని బాలానగర్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు, భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ నుండి 10 మంది ఎంపికైనట్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు భోగాల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మాస్టర్స్ విభాగంలో, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్,మహంతి వెంకట కృష్ణాజి(సుధా జ్యువెలర్స్ అధినేత), కోమండ్ల వేణు, పి.రామకృష్ణ, ఇండ్ల శ్రీనివాసరావు,గాలి రామ్మోహన్రావు నేషనల్ గోల్డ్ మెడలిస్ట్ జూనియర్స్ విభాగంలో, నిశాంత్,భాను,మోతుకూరి పవన్,రవి వర్మ. మహిళల విభాగంలో, మామిడి భూమిక ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను అక్టోబర్ నెలలో 14వ తేదీ నుండి 18వ తేదీ వరకు జరిగే జాతీయస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు ఎంపిక అవుతారని తెలిపారు. ఈ ఎంపికైన క్రీడాకారులను,పట్టణ ప్రముఖులు మరియు,పలు క్రీడా సంఘాలు,రాజకీయ నాయకులు,గ్రీన్ భద్రాద్రి టీం సభ్యులు,రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ ఉపాధ్యక్షులు వి మల్లేష్, జిల్లా అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సెక్రటరీ మరియు కోచ్ జివిరామిరెడ్డి, పట్టణ ప్రముఖ సంఘ సేవకుడు గాదె మాధవరెడ్డి, సిటీ స్టైల్ జిమ్ సభ్యులు అభినందించారు.

విజయ బాలాజీ గార్డెన్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి, నేటిధాత్రి:

భూపాలపల్లి రూరల్ మండలం మోరం చపల్లి గ్రామ శివారులో ఎస్ఎం కొత్తపల్లి రోడ్డులో నూతనంగా నిర్మించిన మోకిరాల తిరుపతి రావు కు చెందిన విజయ బాలాజీ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అనంతరం ఫంక్షన్ హాల్ ను కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ పేద మధ్య తరగతి కుటుంబాలకు అందుబాటు ధరలల్లో ఈ ఫంక్షన్ హాల్లో శుభకార్యాలు చేసుకునేలా చూడా లని యజమానికి సూచించారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే కు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చంద్రయ్య మధు వంశీ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

అవినీతి అధికారులను పట్టుకున్న ఏసీబీ అధికారులు

గుండాల(భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి: భద్రాది కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి ఎంపీడీవో ఆఫీసులో ఏసీబీ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. మర్కోడు మాజీ ఉపసర్పంచ్ కమల దగ్గర నుండి కాంట్రాక్ట్ బిల్లుల కోసం 15000 డిమాండ్ చేయగా ఉప సర్పంచ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. అయితే ఆళ్లపల్లి ఎంపీవో శ్రీనివాసరావు, మర్కోడు పంచాయతీ సెక్రెటరీ నాగరాజు కలిసి ఉపసర్పంచ్ నుంచి లంచం తీసుకుంటుండగా ఏసీబీ డిఎస్పీ రమేష్ అధికారులను రెడ్ హ్యాండెడ్ పట్టుకున్నట్లు తెలిపారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ

వీధి కుక్కల దాడిలో బాలుడికి గాయాలు

శాయంపేట, నేటిధాత్రి:

ఆడుకుంటున్న బాలుడిపై వీధి కుక్కల దాడి చేసి గాయపరి చాయి. ఈఘటన హనుమ కొండ జిల్లా శాయంపేట మండలంలో బుధవారం చోటు చేసుకున్నది వివరా ల్లోకి వెళితే వంగరిరాజు విజయ దంప తుల కుమారుడు శివసాయిపై ఈరోజు ఉదయం శాయంపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ముందు పిల్లలతో ఆడు కుంటుండగా కుక్కలు ఒక్కసారిగా దాడి చేశాయి. బాలుడి అరుపులు విన్న స్థాని కులు కుక్కలను తరిమికొట్టారు వెంటనే తల్లిదండ్రులకు తెలియజే యడం జరిగి ంది గ్రామపం చాయతీ పరిధిలో కుక్క లు అధికంగా ఉన్నాయని వాటిని పట్టు కొని తరలించాలని స్థానికులు కోరు తున్నారు.

GWMC
GREATER WARANGAL MUNICIPAL CORPORATION
వరంగల్ మహా నగర పాలక సంస్థ

వరంగల్ తూర్పు అభివృద్ధిలో తడబాటు



శిధిలావస్థలో ఉన్న వరంగల్ రెవెన్యూ కార్యాలయం

- హనుమకొండలో జరిగిన అభివృద్ధి వరంగల్లో జరగలేదా?
- పేరుకే వరంగల్ జిల్లా..., కార్యాలయాలు అన్ని హనుమకొండలోనే?,...
- ఆమెడ దూరంలో వరంగల్ నగర అభివృద్ధి?పాలకులు మారినా మారని నగరం?
- నగర మేయర్లుగా పనిచేసిన ముగ్గురు వరంగల్ తూర్పునకు చెందినవారే అయినా మారని తూర్పు తీరు
- వరంగల్ జిల్లా ఏర్పడి ఏండ్లు గడిచినా, కొత్త ప్రభుత్వం వచ్చి తొమ్మిది నెలలైనా పూర్తి కాని కలెక్టరేట్, అభివృద్ధిలో పార్టీల, పాలకుల బాగమెంత?
- మేము ఏం అన్యాయం చేశాం?... సిటీలో మేము భాగం కాదా? అభివృద్ధి మాకు అవసరం లేదా అంటున్న వరంగల్ నగర వాసులు

చిన్నపాటి వర్షానికే అధ్వాన్నంగా రోడ్లు..

బస్ షెల్టర్ లేని పోచం మైదాన్ ప్రాంతం..

నగరంలో ఎక్కడ చూసిన చెత్త చెదారం..

నడి రోడ్డుపై యదేచ్ఛగా పార్కింగ్.. కానరాని ట్రాఫిక్ పోలీసులు

నేటిధాత్రి, వరంగల్ తూర్పు

తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత రెండో రాజధానిగా పేరున్న ఓరుగల్లుకు (వరంగల్ నగరం) అభివృద్ధి మాత్రం అత్యంత శూన్యం అనే చెప్పవచ్చు. వరంగల్ జిల్లాలో వరంగల్ తూర్పు నియోజకవర్గం రెండు మండలాలతో కూడుకున్నది. ఇంత చిన్న నియోజకవర్గం రాష్ట్రంలో ఎక్కడా లేదు, 1998లో వరంగల్ మండలం ఏర్పాటు కాగా, 2015లో ఖిలా వరంగల్ మండలం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నియోజకవర్గ పరిధిలో ఒక్క రెవిన్యూ డివిజన్ మాత్రమే ఉంది. వరంగల్ జిల్లా ఏర్పడి ఏండ్లు గడిచినా, కొత్త ప్రభుత్వం వచ్చి తొమ్మిది నెలలైనా వరంగల్ జిల్లా కలెక్టరేట్ నిర్మాణం పనులు నత్త నడకన కొనసాగుతున్నాయి., కార్యాలయాలు అన్ని హనుమకొండలోనే ఉన్నాయి. వరంగల్ తూర్పు నగరంలో కొన్ని చోట్ల అధ్వాన్నంగా తయారైన రోడ్లను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. నగరంలో చాలా చోట్ల జంక్షన్ల అభివృద్ధి జరుగలేదు. వరంగల్ తూర్పులో చెప్పుకోదగ్గ ఒక ప్రభుత్వ కాలేజీ కానీ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థల కార్యాలయాలు కానీ నెలకొల్పే ఆలోచనలో లేరు పాలకులు. కనీసం పేరొందిన ప్రైవేట్ స్కూల్స్ కానీ, హాస్పిటల్స్ కానీ కూడా లేవు. అన్ని హనుమకొండకే పరిమితం అయ్యాయి అని చెప్పొచ్చు. వరంగల్ నుండి తమ పిల్లల చదువుల కోసం హనుమకొండకు షిఫ్ట్ అయుతున్నారు అంటే అర్థం చేసుకోవచ్చు వరంగల్ తూర్పు ఏమాత్రం అభివృద్ధి చెందింది అని. వరంగల్ తూర్పు అంటేనే లేబర్ ఏరియాగా చూస్తున్నారు కొందరు. హనుమకొండ నగరంతో పోలిస్తే అన్నిట్లా వెనకంజ అనే మాట అటు అధికారుల్లోను, ఇటూ రాజకీయ నాయకులు సైతం అదే చెప్తుంటారు. గత కొన్ని సంవత్సరాలుగా పూర్తి కాని కలెక్టరేట్ చూస్తుంటే తెలుస్తుంది పాలకుల చిత్తశుద్ధి. ఇప్పటికీ మొదలు కానీ వరంగల్ బస్ స్టాండ్ పనులు. హనుమకొండ నగరం చుట్టూ విలీన గ్రామాల వరకు ఉన్న అభివృద్ధి, వరంగల్ తూర్పు నుండి చుట్టూ పక్కల విలీన గ్రామాలకు రాకపోకలు సాగించే రోడ్డులో కనీసం స్ట్రీట్ లైట్స్ లేవు. తూర్పులో కానరాని స్మార్ట్ సిటీ పనులు, వరంగల్ తూర్పులో కనీసం అద్దెకు అయిన ఉండలేని కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు వాటిని వరంగల్ కు రప్పించే ఆలోచన లేని నాయకులు ఉన్నారు తూర్పులో. జిల్లాలు వేరు అయిన కానీ మారని జిల్లా న్యాయస్థానం, జిల్లా కలెక్టరేట్, వరంగల్ ఆర్డీవో కార్యాలయం ఇలా మిగతా ప్రభుత్వ కార్యాలయాలు అన్ని హనుమకొండలోనే ఉండటం గమనార్హం. వరంగల్ హన్మకొండ ఆర్టీవో (రవాణాశాఖ) కార్యాలయంలు వరంగల్లో కలిసి ఉండేది. అలాంటి ఆర్టీవో కార్యాలయంను పట్టుబట్టి హనుమకొండకు తీసుకెళ్లిన అప్పటి హనుమకొండ ప్రజాప్రతినిధి. అలాంటిది వరంగల్ ఆర్డీవో కార్యాలయం, ఇతర కార్యాలయాలు హన్మకొండలో ఉన్న కూడా ఒక్కటి వరంగల్ నగరంకు తీసుకొచ్చిన దాఖలాలు లేవు తూర్పు ప్రజాప్రతినిధుల దగ్గర. నగర మేయర్లుగా పనిచేసిన నన్నపనేని నరేందర్, గుండా ప్రకాష్, ప్రస్తుతం గుండు సుధారాణిలు వరంగల్ తూర్పునకు చెందినవారే అయిన మారని వరంగల్ తూర్పు తీరు. హనుమకొండ నగరంతో పోలిస్తే వరంగల్ నగరం చాలా వెనుకబడే ఉంది అని చెప్పొచ్చు. గత పాలకులు “నాలుగు వేల రెండు వందల కోట్ల రూపాయలతో” అభివృద్ధి చేసాము అని పదే పదే చెప్పారు. కానీ క్షేత్ర స్థాయిలో అయితే అది కనబడలేదు? పర్యాటక రంగం అయిన ఖిలా వరంగల్ లో కానరాని అభివృద్ధి. కనీసం పర్యాటకులకు టాయిలెట్ల సౌకర్యం కూడా లేదు., ఖిలాలో ప్రారంభానికి నోచుకోలేని కొన్ని క్షేత్రాలు ఉన్నాయి. వరంగల్ తూర్పులో పాతబస్తీ పేరుతో వెనుకబడిన అండర్ రైల్వేగేట్, కరీమబాద్ ప్రాంతాలు. స్థానికులకు అధికారం ఇచ్చిన కానీ పట్టించుకున్న దాఖలాలు లేవు. పాలకులు మారినా అభివృద్ధి నోచుకోలేని పాతబస్తీ ప్రాంతాలు. అండర్ రైల్వే గేట్, పెరుకవాడ, కరీమబాద్, రంగశాయిపేట, ఉర్సు, శివనగర్, శాకరాసికుంట ఇలా చాలా ఏరియాల్లో ఇప్పటికీ అభివృద్ధిలో వెనుకబడే ఉంది అని చెప్పొచ్చు. ఒక రెండు వందల కోట్లతో 35వ, 36వ డివిజన్లను అభివృద్ధి చేశాం అని చెప్పిన మాటలు విన్నాం కానీ అభివృద్ధి అంతంత మాత్రమే అక్కడ కూడా. నగరంలో ఎక్కడ చూసిన చెత్త చేదరంతో కూడిన రోడ్లు. రోడ్ల మీదనే యదేచ్ఛగా పార్కింగ్. కానరాని ట్రాఫిక్ పోలీసులు. వరంగల్ మండల రెవెన్యూ కార్యాలయ పురాతన భవనం శిధిలావస్థలో ఉంది. కొత్త ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలైనా, కొత్త పాలకులు కూడా ప్రత్యేక దృష్టి పెట్టని పరిస్థితి. గ్రూపులు, రాజకీయాలు, కార్పొరేటర్లను పార్టీలోకి చేర్చుకోవడం తప్ప ప్రత్యేక అభివృద్ధి చేపట్టలేదు అని అనుకుంటున్నారు నగరవాసులు. మేము ఏం అన్యాయం చేశాం?... సిటీలో మేము భాగం కాదా? అభివృద్ధి మాకు అవసరం లేదా అంటున్న వరంగల్ తూర్పు నగర వాసులు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి వరంగల్ తూర్పు అభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్న వరంగల్ తూర్పు ప్రజలు.

వైద్యురాలు అత్యాచారం(హత్య)తీవ్ర దిగ్భ్రాంతిని కలుగచేస్తుంది

- మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రొవ్వొత్తుల ర్యాలీ

మహిళా డాక్టర్ పై అత్యాచారం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలి
మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ
We want justice
మహిళా కాంగ్రెస్ పార్టీ - పరకాల

పరకాల, నేటిధాత్రి:

పట్టణంలోని అమరధామంలో శిక్షణ పందుతున్న డాక్టర్ హత్యాచారాన్ని ఖండిస్తూ ఆమెమృతి పట్ల సానుభూతి తెలుపుతూ క్రొవ్వొతులు వెలిగించి సంఘీభావం తెలిపారు. కోల్కతాలోని ఆర్జికర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో ట్రైనీ వైద్యురాలిపై అత్యాచారం జరిపి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని మహిళా కాంగ్రెస్ నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పంచగిరి జయమ్మ,మహిళా అధ్యక్షురాలు పసుల విజయ మాట్లాడుతూ వైద్యురాలిపై జరిగిన దారుణ అత్యాచారం హత్య తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని అన్నారు. ఈ ఘటన దేశ వ్యాప్తంగా వైద్య రంగంలో మహిళల్లో అభద్రతా భావం పెంచుతు ందని అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యా వైద్య సంస్థల్లో భద్రతా చర్యలు చేపట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం అయిందని ఈ కేసును విచారించడంలో స్థానిక అధికారుల తీరు సరికాదని మండిపడ్డారు. మెడికల్ కాలేజీ లాంటి చోటా డాక్టర్లకు భద్రత లేకపోతే తల్లిదండ్రులు వారి కూతుర్లను చదువుల కోసం ఎలా బయటకు పంపుతారని, నిర్భయ కేసు తర్వాత చేసిన కఠిన చట్టాలు కూడా ఇలాంటి నేరాలను అరికట్టడంలో ఎందుకు విఫలమవుతున్నాయని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్,రూరల్ మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి,చిన్నలగునాథ్,చందుపట్ల రాఘవరెడ్డి,దుబాస్ వెంకటస్వామి,రాజి రెడ్డి,లక్కం శంకర్,శనిగరపు విజయ,బుస్స భారతి,సాంబలక్ష్మి,దాట్ల కోమల,ఎండి అఫీనా,నీల, బండి అంజలి,రాజమ్మ,పసుల భద్రయ్య,ఎండి సాధిక్ పాష, రమేష్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ పట్ల 22 న మండల కేంద్రాలలో ధర్నాలు..!

- రాష్ట్రంలో 40 శాతం అందని రుణమాఫీ.
- రుణమాఫీ పట్ల మఖ్యమంత్రి ఒక మాట..మంత్రులది ఒక మాట
- నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట, నేటిధాత్రి:

రుణమాఫీ పూర్తయిందని ముఖ్యమంత్రి మాటలు చెప్తుంటే.. మంత్రులు మనిషికో మాట చెబుతూ రైతన్నలను అయోమయానికి గురి చేస్తున్నారు. ఇప్పటికీ రైతుల రుణమాఫీ రాష్ట్రంలో మొత్తం 40 శాతం మాత్రమే పూర్తయిందని బీఆర్ఎస్ నేత,నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా పిలుపుమేరకు రాష్ట్రంలోని రైతులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22 న నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో రైతులతో ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు పెద్ది ప్రకటించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో రైతులు కాంగ్రెస్ ప్రభుత్వ రుణమాఫీ ప్రయోజనం పొందకపోవడంతో ఆందోళన చేస్తున్నారని అన్నారు. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు లక్షల వరకు అందరికీ రుణమాఫీ అయ్యిందని చెబుతుంటే..మంత్రులు మాత్రం ఇంకా రుణమాఫీ పూర్తికాలేదని ..ఈ కార్యక్రమం కొనసాగుతుందని చెబుతున్నారని ఎద్దేవా చేశారు. ఎవరికీ తోచిన విధంగా వారు మాట్లాడుతూ రైతన్నలను అయోమయానికి,ఆవేదనకు గురిచేస్తున్నారని పెద్దిసుదర్శన్ రెడ్డి ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు రెండు లక్షల వరకు రుణమాఫీని అందరికీ వర్తింప చేస్తామని కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఎన్నికలు కాగానే రైతు రుణమాఫీ కోసం రూ. 40 వేల కోట్ల రూపాయలు అవసరమని స్వయంగా ముఖ్యమంత్రే చెప్పారని%ౌ% కానీ కేబినెట్ మాత్రం కేవలం 31 వేల కోట్లకు మాత్రమే అనుమతిచ్చిందన్నారు. ఇక బడ్జెట్లో 26 వేల కోట్లకు మాత్రమే ఆమోదం తెలిపి రైతులను మోసం చేశారని ఆరోపించారు. బడ్జెట్ లో కేటాయించిన రూ. 26 వేల కోట్లలో నుంచి కేవలం 18 వేల కోట్ల రూపాయలే ఖర్చు చేసి రైతులను నిలువునా ముంచినట్లు తీవ్రంగా మండిపడ్డారు. రైతు రుణమాఫీ జరగక ఆందోళన చేస్తున్న రైతులకు అండగా ఉండాల్సింది పోయి%ౌ% మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులను మరింత గందరగోళానికి గురిచేస్తున్నారని పెద్ది సుదర్శన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం 40 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ లబ్ధి చేకూరలేదని, క్షేత్రస్థాయి నుంచి తమకు సమాచారం అందిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరికి కారణంగా లక్షలాది మంది రైతన్నలు రోజు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి దాపురించిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీని వెంటనే చేయాలని, ఈ మేరకు స్పష్టమైన ప్రకటన చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. డిసెంబర్ 9 లోగా రుణమాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఆ తర్వాత ఆగస్టు 15 అంటూ మరోసారి మాట తప్పారని కేటీఆర్ మండిపడ్డారు. అడ్డగోలు ఆంక్షలు పెట్టి రైతులకు రుణమాఫీ అందకుండా చేసిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు. లక్షలాది మంది రైతన్నలకు అండగా ఉండేందుకు ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకువచ్చేందుకే ఈనెల 22వ తేదీన అన్ని మండల కేంద్రాలతో పాటు నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతన్నలకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ అందే వరకు భారత రాష్ట్ర సమితి తరపున ప్రభుత్వం పైన పోరాటం ఆగదని పెద్ది సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.

మోకుదెబ్బ ఆధ్వర్యంలో 25 న సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

- నర్సంపేట ఎమ్మెల్యే,ఏసీపీలను ఆహ్వానించిన మోకుదెబ్బ నాయకులు.

నర్సంపేట, నేటిధాత్రి:

బహుజన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని నర్సంపేట పట్టణంలో గల పాకాల సెంటర్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ ఆధ్వర్యంలో ఈ నెల 25 న వేడుకలు నిర్వహించనున్నట్లు గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. నర్సంపేటలో జరిగే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి, ఏసీపీ కిరణ్ కుమార్ ల ను ఆహ్వానించినట్లు రమేష్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేడుకను పురస్కరించుకొని సర్వాపురం రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద నుండి ద్విచక్ర వాహనాలతో ప్రారంభమై,ఆర్డీఓ ఆఫీస్ మీదుగా ఎమ్మెల్యే క్యాంపు (ఆర్%డ %బి) కార్యాలయం నుండి ఉదయం 10 గంటలకు బహుజన సోదరులతో (గౌడ) ర్యాలీ పాపన్న గౌడ్ విగ్రహం వరకు జరుగుతుందన్నారు. ర్యాలీ అనంతరం పాపన్న గౌడ్ విగ్రహం వద్ద 11 గంటలకు సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు. డివిజన్ లోని అన్ని మండలాల పరిధిలోని ప్రతి గ్రామం నుండి గౌడ కులస్తులు సకాలంలో హాజరై పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమం విజయవంతం చేయాలని రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ జయంతి కార్యక్రమనకు మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్, సెక్రటరీ జనరల్ రగుల సిద్ది రాములు గౌడ్ హాజరువుతున్నారని రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోపాగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు మచ్చిక రాజు గౌడ్, శీలం వీరన్న గౌడ్,మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బోడిగే మల్లేశం గౌడ్, కొండి రాము గౌడ్,ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్,డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాంపల్లి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు గండి గిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

5వ అంతస్థు లిఫ్ట్ పైనుండి పడి ఆర్టీసీ డ్రైవర్ కుటుంబానికి తీవ్ర గాయాలు

- రాఖీ పౌర్ణమికి ఒక రోజు ముందు ఘటన
- ఆర్టీసీ తార్నాక దవాఖానలో చికిత్స.

నర్సంపేట, నేటిధాత్రి: రాఖీ పండుగకు ఒక రోజు ముందు ఆర్టీసీ నర్సంపేట డిపోకి చెందిన ఓ డ్రైవర్ తో సహా అతని కుటుంబం ఖమ్మం జిల్లాలోని ఓ అపార్ట్ మెంట్ లోని 5వ అంతస్థు లిఫ్ట్ పై నుండి ప్రమాదవ శాత్తు పడి తీవ్ర గాయాల పాలయ్యారు. ఆర్టీసీ నర్సంపేట డిపోకు చెందిన బిఎస్ 6 కేఎంపీఎల్ టిమ్ డ్రైవర్ కేతిడి అశోక్ రెడ్డికి సోదరుడు కమలాకర్ రెడ్డి గృహ ప్రవేశానికి భార్య భవాని, అల్లుడు గంగిడి క్రాంతి కుమార్ రెడ్డి తో కలిసి ఖమ్మం జిల్లాలోని కాలువ ఒడ్డు ప్రాంతానికి ఆదివారం వెళ్లారు. గృహ ప్రవేశం అనంతరం అశోక్ రెడ్డి తో కలిసి ముగ్గురు లిఫ్టులో క్రిందికి బయలుదేరారు. అంతలోనే ఉన్నట్టుండి అకస్మాత్తుగా ఐదవ అంతస్తు నుండి ప్రమాదవశాత్తు లిఫ్ట్ బలంగా కింద పడిపోవడంతో డ్రైవర్ అశోక్ రెడ్డికి ఎడమ కాలు, భార్య భవానికి రెండు కాళ్లు, అల్లుడు క్రాంతి కుమార్ రెడ్డికి కుడికాలు విరిగి తీవ్ర గాయాలపాలై లిఫ్ట్ లోనే కూలబడ్డారు. అశోక్ రెడ్డికి కాలు విరగడంతో పాటు, వెన్నుపూస 32 బి వద్ద కూడా గాయాల య్యాయి. దీంతో వారింట్లో రాఖీ పండుగకు ముందే విషాదం నెలకొంది. వెంటనే వారిని అశోక్ రెడ్డి బంధువులు ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు చేర్చారు. అక్కడ ప్రథమ చికిత్స అందిం చిన అనంతరం వారిని ఆర్టీసీ కి చెంది న సికింద్రాబాద్ లోని తార్నాక హాస్పిటల్ కు తరలిం చారు. ప్రస్తుతం వారికి డాక్టర్లు చికిత్స అందిస్తున్నారు.

ఉమా పార్ధివాదేహానికి నివాళులు అర్పించిన బిఎస్పి మండల అధ్యక్షురాలు రవళి

పరకాల, నేటిధాత్రి: హన్మకొండ జిల్లా పరకాల మున్సిపాలిటీలోని రెండో వార్డులో బొట్ల ఉమా పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన బీఎస్పీ పట్టణ అధ్యక్షురాలు మడికొండ రవలి. ఈ సందర్భంగా రవళి మాట్లాడుతూ పేదరికంతో బాధపడుతూ అనారోగ్యంతో మృతి చెందిన బొట్ల ఉమా కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎలాంటి ఆస్తిపాస్తులు లేని వారికి ప్రభుత్వమే అండగా ఉండాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ వైస్ ప్రెసిడెంట్ మోర్ వెంకటేశ్వర్లు బిఎస్పీ నాయకులు రెండో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి వరంగల్ మాజీ గవర్నమెంట్ ప్లీడరు గంట సంజీవ రెడ్డి గారి మృతి

హనుమకొండ, నేటిధాత్రి:

మాజీ గవర్నమెంట్ ప్లీడరు గంట సంజీవ రెడ్డి గారి సంతాప సభ హనుమకొండ కోర్టు ఆవరణలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ హాల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాతంగి రమేష్ బాబు గారి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సీనియర్ న్యాయవాదిని కోల్పోవడం న్యాయవా దుల అందరికీహూహా తీరని లోటని అన్నారు. పలువురు సీనియర్ న్యాయవా దులు మాట్లాడుతూ సంజీవ రెడ్డి గారి తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకు న్నారు. సంజీవ రెడ్డి గారు పలు క్రిమినల్, సివిల్ కేసుల లో చాలా అనుభవం గల వ్యక్తి అని అలాంటి ఒక మంచి న్యాయవాదిని న్యాయవాద లోకం కోల్పోవడం చాలా దురదృష్టక రమని అన్నారు. ఇట్టి సంతాప సభలో వరంగల్ బార్ ప్రెసిడెంట్ టీ.జీవన్ గౌడ్ మరియు హనుమకొండ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పోషిని రవీందర్ మరియు కమిటీ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు సహోదర్ రెడ్డి, అంబరీష్, వేంకటేశ్వర రావు, వి.గణేష్, రమేష్ గౌడ్, హనుమకొండ జిపి నరసింహారావు, చిల్ల రాజేంద్ర ప్రసాద్, జయాకర్ మరియు పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అనిరుధ్ అన్న కానుక

- యన్మన్ గండ్ల జడ్. పీ ఎచ్. ఎస్ / యూ. పీ.ఎస్ పాఠశాలలో విద్యార్థులకు షూ పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి
- విద్యార్థుల నృత్య ప్రదర్శనలతో ఎమ్మెల్యే కి ఘన స్వాగతం

మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి: జడ్చర్ల నియోజకవర్గం నవాబుపేట మండలంలోని యన్మన్ గండ్ల గ్రామంలో జడ్. పీ ఎచ్. ఎస్ / యూ. పీ. ఎస్ పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం రోజు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి కానుకగా షూ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నవాబుపేట మండలం నుంచి యన్మన్ గండ్ల గ్రామాల మీదుగా పాదయాత్ర చేసే సమయంలో యన్మన్ గండ్ల పాఠశాల విద్యార్థులు తనతో చెప్పులు లేకుండా నడవడం చూసి తన మనసు చలించిందని ఆ రోజే తన మనసులో షూ ఇవ్వాలని ఆలోచన వచ్చిందని, ఈ యన్మన్ గండ్ల గ్రామ విద్యార్థుల ద్వారానే జడ్చర్ల నియోజకవర్గం లోని ప్రతి పేద విద్యార్థులకు షూ ఇవ్వాలని ఈ నిర్ణయం తీసుకున్నానని అన్నారు.

మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కి సవాల్ విసిరిన జడ్చర్ల ఎమ్మెల్యే..

గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో పాఠశాలల అభివృద్ధి శూన్యమని అన్నారు. జడ్చర్ల నియోజకవర్గం లో ఏ పాఠశాలకు వెళ్లినా ఇదే పరిస్థితి ఉందని భూముల కబ్జాలపై ఉన్న శ్రద్ధ పాఠశాలల అభివృద్ధిపై చూపలేరని అన్నారు. పోలేపల్లి సేజ్ లో డబ్బులు వసూలు చేసి సి ఎల్ అర్ ఫౌండేషన్ పేరుతో తన సొంత డబ్బులు ఖర్చు పెట్టి స్కూటీలు పంపిణీ చేశానాని అబద్ధపు ప్రచారం చేశాడన్నారు. జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి..నేను చెప్పిన మాట అబద్ధమని నిరూపిస్తే పర్వతాపూర్ మైసమ్మ అమ్మవారి ఆలయంలో ప్రమాణానికి సిద్ధమని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సవాల్ విసిరారు. యన్మంగండ్ల పాఠశాలలో యూ. పీ ఎస్ మరియు జడ్. పీ ఎచ్. ఎస్ పాఠశాలలకు కావలసిన అదనపు గదులు, టాయిలెట్స్ నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు.అలాగే జడ్చర్ల మండలంలోని కొండేడు, నెక్కొండ, లింగంపేట్, కోడ్గల్ గ్రామాలలో చెక్ డ్యాం నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క ని కోరడం జరిగిందని అన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో నా మిత్రుల సహకారంతో మరియు పరిశ్రమల వారితో మాట్లాడి మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తానని అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ తో మాట్లాడి పాఠశాలలో క్రీడ ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. 2024-2025 సంవత్సరం లో జరిగే పదవ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దే నిర్దేశకులు ఉపాధ్యాయులే

- ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం
- బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

చేర్యాల, నేటిధాత్రి: విద్యార్థులను తీర్చిదిద్దే నిర్దేశకులు కేవలం ఉపాధ్యాయులేనని జడ్పీ హెచ్ఎం ఎం. అయిలయ్య, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మెడిచేల్మి అయోధ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాల మెంబర్ అందె అశోక్ లు అన్నారు. బుధవారం ఆకునూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి వారి సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆకునూరు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఎన్నో విశిష్ట సేవలు అందించారని గుర్తు చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి విద్యార్థుల మనసును చూరగొని పాఠశాలకే వన్నెతెచ్చారని గుర్తు చేశారు. ఇదే స్ఫూర్తితో వారు బదిలీపై వెళ్లే పాఠశాలల్లోనూ విద్యార్థులకు మరింత సేవలు అందించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా పేరు పొంది ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులు తాటికొండ యాదయ్య, అక్కనపల్లి ఇంద్రసేన రెడ్డి, గొంటి బుచ్చయ్య, ఉప్పల భాస్కర్, సందిటి సులోచన, కామిడి రత్నమాల కు శాలువా కప్పి ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం హెచ్ ఎంగా పదోన్నతి పొందిన అయోధ్యను, బదిలీ పై వచ్చిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తోళ్ల రాజేశ్వరి, మాజీ ఎస్ఎంసీ చైర్మన్లు కొంక శశిధర్, నాగమల్ల కృష్ణమూర్తి, రిటైర్డ్ ఉపాధ్యాయులు టీ. వీ నారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు శ్యామ్ సుందర్ రెడ్డి, రాధాబాయ్, సమ్మయ్య, రాజయ్య, నరేష్, ప్రేమ్ కుమార్, సరోజిని, భవాని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సామాజిక వైద్యశాలకు సూపరింటెండెంట్ ను నియమించాలి

◆ 18 మంది డాక్టర్లకు కేవలం 6 డాక్టర్లు.

చిట్యాల, నేటిధాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రానికి నూతన సూపరింటెండెంట్ ను నియమించాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని తెలుపుతున్నాం. బుధవారం చిట్యాల మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించి రోగులను పరామర్శించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పటల్ కు గత కొన్ని ఏండ్లుగా సూపరింటెండెంట్ హోదాలో విధులు నిర్వహించిన డాక్టర్ తిరుపతి ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా బదిలీ అయ్యారు. దాదాపు గత నెల రోజుల నుండి హాస్పటల్ కు సూపరింటెండెంట్ లేకపోవడంతో నిరంతర సేవలకు అంతరాయం కలుగుతుందని ఈ 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రంలో 18 మంది డాక్టర్లకు కేవలం ఆరుగురు డాక్టర్లు మాత్రమే విధులు నిర్వహించడం వలన రోగులకు సరైన విధంగా సేవలు అందకపోవడం వలన వరంగల్ హనుమకొండ హైదరాబాదు లాంటి పెద్ద పట్టణాలకు వెళ్లి వైద్య సేవలు పొందుతున్నారని దాంతో ఆర్థికంగా పేదలు ఇబ్బందులు పడుతున్నారని తెలుపుతున్నాం. సిహెచ్సి చిట్యాల లో సిటీ స్కానింగ్ ఎమ్మారై స్కానింగ్ తదితర అన్ని ల్యాబ్ పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మారుమూల మండలమైన చిట్యాలకు నూతన సూపర్డెంట్ గా ఉత్తమ సేవలు అందించగల అనుభవం గల అంకిత భావంతో పనిచేసే కొత్త సూపరింటెండెంట్ ను నియమించి స్కానింగ్ పరికరాలతో పాటు అన్ని రకాల వైద్య పరీక్షలు జరిగేటట్లు జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని పేదలకు నాణ్యమైన కార్పొరేట్ వైద్యం అందుటట్లు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో మండల ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో డి సాయి కుమార్ అశోక్ సమ్మయ్య పాల్గొన్నారు.

28వ వార్డు సమస్యలను పరిష్కరించిన సింగరేణి జిఎం

- సిపిఐ కౌన్సిలర్ నూకల భూలక్ష్మి చంద్రమౌళి
- కాలనీ సమస్యలపై సింగరేణి జిఎంను కలిసిన కౌన్సిలర్

భూపాలపల్లి, నేటిధాత్రి: భూపాలపల్లి పట్టణంలోని 28వ వార్డు లో ఉన్న పెండింగ్ సమస్యలను అడిగిన వెంటనే జిఎం పరిష్కరించారని అవార్డు సిపిఐ కౌన్సిలర్ నూకల భూలక్ష్మి చంద్రమౌళి తెలిపారు. బుధవారం సింగరేణి జిఎం 28వ వార్డు సమస్యలపై 28వార్డు ఎండి కోటర్స్ గ్రౌండ్ కి సంభందించి అనేక పనులు పెండింగ్ లో వున్నాయనీ జిఎం దృష్టికి తీసుకు వెళ్ళగానే సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. ఎండి క్వార్టర్స్ లో ఉన్న గ్రౌండ్లో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించడంలో జీఎం చొరవ చూపారని అన్నారు. అని చెప్పగానే ఎండి కోటర్స్ గ్రౌండ్ లో నిర్మాణ పనులను ప్రారంభించడానికి ఎంతో కృషి చేసిన భూపాలపల్లి జనరల్ మేనేజర్ అభిహుసేన్ కు కార్మికుల పక్షాన, వార్డు ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పాఠశాల అభివృద్ధి కోసం పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులకు ఘనంగా సన్మానం

చేర్యాల, నేటిధాత్రి: మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి, పెద్దరాజుపేట హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రచ్చ కిష్టయ్య పాఠశాల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నారని కత్తుల భాస్కర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాఠశాల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నందువల్ల గ్రామస్తులతో కత్తుల భాస్కర్ రెడ్డి పాఠశాలకు వెళ్లి ప్రధానోపాధ్యాయులు రచ్చకిష్టయను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మరికొండ కమలాకర్, గుడిసె రాజు తదితరులు పాల్గొన్నారు.

మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ను ఘనంగా సన్మానించిన పార్టీ శ్రేణులు

ముత్తారం, నేటిధాత్రి: ముత్తారం మండలంలోని జిల్లాలపల్లి గ్రామాన్ని నూతన గ్రామపంచాయతీ ఏర్పాటుకు కృషిచేసినందుకు రాజా గృహం లో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు పెద్దపల్లి మాజీ జడ్పీ చైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జి పుట్ట మధుకర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమం లో తాజా మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య తాజా మాజీ ఎంపీటీసీ అల్లం తిరుపతి తాజా మాజీ సర్పంచ్ నూనె కుమార్ సింగల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజి రెడ్డి మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి అనవేనా శంకర్ అనవేనా సమ్మయ్య గ్రామస్తులు పాల్గొన్నారు

కామాంధులను కఠినంగా శిక్షించాలి

- మెడికో హత్య నిందితులను ఉరితీయాలి.
- సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రవీణ్ కుమార్


AIYF
కలకత్తాలో ట్రైనీ డాక్టర్ పై సామూహిక అత్యాచారం చేసిన కామాంధులను కఠినంగా శిక్షించాలి
TO IMPLEMENT CENTRAL PROTECTION ACT FOR WOMEN
Justice for Dr.Moumita Debnath
CPI - భూపాలపల్లి

భూపాలపల్లి, నేటిధాత్రి: కలకత్తాలో జరిగిన మెడికో హత్య నిందుతులను వెంటనే ఉరిశిక్ష వేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి సొత్కు ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. అంబేద్కర్ సెంటర్లో భూపాలపల్లి సిపిఐ పట్టణ కమిటి ఆధ్వర్యంలో మెడి కో హత్యను నిరసిస్తు భారీ క్యాండిల్ ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ..బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి దేశంలో మహిళలపై హత్యాచారాలు, హత్యలు జరుగుతున్నా యని మండిపడ్డారు. దానికి నిదర్శనమే మణిపూర్ ఘటన అని అది మరవక ముందే కలకత్తాలో మెడికల్ విద్యార్థిపై దుండగులు పాషవికంగా రేప్ చేసి ఆతరువాత ఆమెను హత్య చేయడం సభ్యసమజం తలదించు కునేలా ఉందన్నారు. దేశంలో పూర్తిగా మహిళలకు భద్రత లేదని,ఇలాంటి నిందుతులను ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి నిందుతులకు శిక్షలు పడే విధంగా కఠిన చట్టాలను ఏర్పాటు చేయాలని అన్నారు. నిర్భయ లాంటి అనేక ఘటనలు జరిగిన ప్రభుత్వాలు సత్వర న్యాయ చర్యల తీసుకోకపోవడం వల్లనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని అన్నారు. అత్యాచారం చేసిన కామాంధులను కఠినంగా శిక్ష విధించాలని కోరారు. లేదంటే రాబోయే రోజుల్లో పెద్దెత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు క్యాత రాజ్ సతీష్, ఆసీప్ పాష, నూకల చంద్రమౌళి, తాళ్ల పోషం, వేముల శ్రీకాంత్, నేరెళ్ల జోసఫ్,పొనగంటి లావణ్య,సాకేత్ రెడ్డి,యాకుప్ పాషా, ఆరబోయిన వెంకటేష్, పీక రవి,గోలి లావణ్య, శ్రావణి, వైష్ణవి, రక్షిత, తిరుపతమ్మ, స్వప్న, పూజా, నజీయా, సుభద్ర, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మానానికి ఆర్థిక సహాయం

- మంచి పనులకు అందరూ సహకరించాలి
- జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్



వర్ధన్నపేట, నేటిధాత్రి: వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో శ్రీ హనుమాన్ ఆలయ పునర్నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయాన్ని పునర్నిర్మానం చేయడం ఎంతో సంతోషకరమని గ్రామంలో ఆధ్యాత్మిక భావాలజాలాన్ని ప్రచారం చేస్తున్న కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ గ్రామంలో ఇలాంటి మంచి పనులకు అందరూ సహకరించాలని కోరుకుంటూ జక్కి అనిత - శ్రీకాంత్ గార్ల పేరు మీద ఆలయ నిర్మాణానికి గాను రూపాయలు 11,116/- అక్షరాల పదకొండు వేల నూట పదహారు రూపాయలను ఆలయ నిర్మాణానికి ఇవ్వడం జరిగింది.. ఇట్టి కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరుకుంటూ శ్రీ హనుమాన్ ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు దోమకొండ శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేశ్వర్లు, బోజ్జా కృష్ణమూర్తి లకు నగదును అందజేయడం జరిగింది



హనుమాన్ ఆలయ నిర్మాణం
గ్రా॥ నల్లబెల్లి, మం॥ వర్ధన్నపేట, జి॥ వరంగల్
నెం. 20
రశీదు
తేది 21/08/24
శ్రీమతి, శ్రీ జక్కి అనిత శ్రీకాంత్
9908069469 నల్లబెల్లి గారి నుండి
(అక్షరాల పదకొండు వేలు నూట పదహారు రూ॥లు)
బిరిళముగా స్వీకరించనైనది.
నోటు: రూ॥ 10,000/-లు ఆపైన ఇచ్చిన చందాదారుల భార్యాభర్తల పేర్లు శిలాఫలకం పై చెక్కబడును.
Rs. 11,116/-
21/08/2024
తీసుకున్నవారి సంతకం.

ఫౌండేషన్ ద్వారా వంటలు చేయడానికి ప్రయత్నించడం విరమించుకోవాలి ఏఐటియుసి

ములుగు, నేటిదాత్రి: ములుగు జిల్లాలో పాఠశాల వంట కార్మికుల సమస్యల పై,ఈరోజు తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి), రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా, ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖాధికారి గారి కార్యాలయం వద్ద ,ధర్నా నిర్వహించి వినతిపత్రం అందించడం జరిగినది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జంపాల రవీందర్ గారు మాట్లాడుతూ, వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలనే లక్ష్యంతో అనేక పోరాటాలు నిర్వహించడం జరిగినది అన్నారు, ఆనాడు జరిగిన పోరాటాలు న్యాయభద్ధమైనవి ,అవి తప్పనిసరిగా పరిష్కరించాలని మద్దతు పలికి ,ప్రత్యక్షంగా నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో పాటుగా ,సీతక్క గారు ,కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు, చాలా మంది మంత్రులు, ఎమ్మెల్యేలు, కూడా పాల్గొన్నారు ,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ,వంట కార్మికులకు నెలకు రూ,, 10 వేల వేతనం అందిస్తామని అన్నారు, అలాగే వంట కార్మికులకు ఉద్యోగ భద్రత కలిపిస్తాము అన్నారు ,కానీ దానికి భిన్నంగా గ్రామాలలో రాజకీయ కారణాలతో కార్మికులను తొవగించే పనిలో పడ్డారు అన్నారు, విధ్యార్థులకు ఇస్తున్న మెనూ చార్జీలు కూడా ,నేటి మార్కెట్ ధరలకు అనుగుణంగా పెంచుతాము అన్నారు, కానీ అధికారంలోకి వచ్చి 8, నెలలు గడుస్తున్నా వారు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదు అన్నారు, అదీ కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా 54200,మంది వంట కార్మికులను రోడ్డున పడేసే విధంగా, సెంట్రలైజ్డ్ కిచెన్ విధానంతో ,వంట కార్యక్రమాన్ని హరేరామ హరేకృష్ణ ఫౌండేషన్ ద్వారా వంటలు చేయడానికి ప్రయత్నించడం చాలా అన్యాయం అన్నారు, ఇప్పటికే 5, నెలలు గా వంట బిల్లులు, కోడిగుడ్ల బిల్లులు, అల్పాహారం బిల్లులు వేతనాలు పెండింగ్ లో ఉన్నాయి అన్నారు, కోడిగుడ్డు ధర మార్కెట్లో రూ, 7/-,లబిస్తుంటే ప్రభుత్వం మాత్రం రూ 5/-, ఇస్తుంది నష్టం ఎంతో మీరే గమనించాలి అన్నారు, మీకు నష్టం వస్తేమాకేంటి బరాబర్ వారానికి మూడుసార్లు గుడ్లు వడ్డించవలసిందే నని ప్రధానోపాధ్యాయులు హుకుం జారీ చేస్తున్నారు, ఎంతవరకు సమంజసం అన్నారు ,అందుకే ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి, హరేరామ హరేకృష్ణ ఫౌండేషన్ ద్వారా వంటలు చేయడానికి ప్రయత్నించడం విరమించుకోవాలి, అలాగే హామీ ఇచ్చిన రూ, 10 వేల వేతనం వెంటనే అందించాలని, మార్కెట్ ధరలకు అనుగుణంగా, మెనూ చార్జీలు తరగతి తో సంబంధం లేకుండా ప్రతీ విద్యార్థికి రూ 25/-, అందించాలని, లేదా కోడిగుడ్ల తో సహ, కూరకాయలు, గ్యాస్, అన్నీ ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు, సమస్యలు వెంటనే పరిష్కరించాలని దానికి వచ్చే దసరా పండుగ లోపు పరిష్కరించాలని, లేనియెడల ధసరా సెలవుల తరువాత సమ్మె లోకి వెళ్ళవలసి వస్తుంది అన్నారు ,ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్, ములుగు జిల్లా అధ్యక్షులు సామల రమ, ప్రధాన కార్యదర్శి గున్నాల రాజకుమారి,పోరెడ్డి ప్రమీల,ఉమ, %వీణ%,ఫర్వీణ, కుడుముల సమ్మక్క, జనగాం శోభ, సమ్మక్క,సరోజన,సంగు పోశమ్మ, చీకుర్తి లక్ష్మి,ఆసరి లక్ష్మి, కమలక్క,రాధ,సలువాల స్వరూప, శ్రీనివాస్, ఏఐటియుసి నాయకులు ముత్యాల రాజు, భవాని,నిర్మల,ఆడెపు లక్ష్మి, మణెమ్మ,నీలమ్మ,తదితరులు పాల్గొన్నారులి

మహిళపై అనుచిత వ్యాఖ్యలకు జైలు శిక్ష జరిమానా

శాయంపేట, నేటిధాత్రి: స్త్రీయొక్క గౌరవ మర్యాదలకు ఆటంకం కలిగించిన వ్యక్తికి 4 సంవత్సరాలు కఠిన కారాగారా శిక్ష మరియు 7,000/- రూపాయల జరిమానా విధించడం జరిగింది. పోలీస్ స్టేషన్ లో పిర్యాది పల్లెపు వీరమ్మ మందారిపేట అను ఆమెను వల్లెపు దుర్గయ్య మందారిపేట అను అతను పల్లెపు వీరమ్మ ఇంట్లోకి చొరబడి చంపుతా అని బెదిరించి, ఆమె యొక్క గౌరవ మర్యాదలకు ఆటంకం కలిగించిన విషయంలో శాయంపేట పోలీస్ స్టేషన్ నందు 2020 సంవత్సరంలో వల్లెపు దుర్గయ్యపై 448,354,506 ఐపిసి క్రింద కేసు నమోదు చేశారు. ప్రస్తుత ఎస్సై ప్రవీణ్ కుమార్ విచారణ జరిపి ఛార్జ్ షీట్ ఫైల్ చేసి పరకాల కోర్ట్ కి పరకాల మేజిస్ట్రేట్ సాక్షాలను విచారించిన అనంతరం పరకాల మేజిస్ట్రేట్ అయిన లింగం.శాలిని సదరు వల్లెపు దుర్గయ్యకు 4 సంవత్సరాలు కఠిన కారాగారా శిక్ష మరియు 7000/- రుసుము వీదిం చబడింది పరకాల మేజిస్ట్రేట్ గారు ఇట్టి కేసులో సాక్షులను విచారించడంలో ఏ పి పిరుధిర క్రు మరియు సాక్షులను సక్రమంగా కోర్టులో ప్రవేశపెట్టి నిందితులకి శిక్ష పడేలా కోర్టు విధులు సక్రమంగా నిర్వర్తించిన ప్రస్తుత కోర్టు డ్యూటీ ఆఫీసర్ రతీష్ మరియు గత కోర్టు డ్యూటీ ఆఫీసర్ శ్రీనివాస ప్రసాద్ ను పరకాల ఏసిపి కిషోర్ కుమార్ శాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్ రావు, మరియు శాయంపేట ఎస్సై ప్రమోద్ కుమార్ అభినందిం చారు.

పలు గ్రామాలను సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి

జైపూర్, నేటిధాత్రి: మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం లోని కిష్టాపూర్, వేలాల, పౌనూర్, శివ్వారం గ్రామపంచాయతీలను ఆకస్మికంగా జిల్లా పంచాయతీ అధికారి డి. వెంకటేశ్వర్ రావు సందర్శించారు. గ్రామాలలో నిర్వహిస్తు న్న పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి గ్రామంలో చెత్తాచెదారం ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి పరిసరాలలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని,కాలువలలో, కుంటలలో క్లోరినేషన్ ప్రక్రియ జరిపించాలని, పారిశుద్ధ్య సిబ్బందికి,గ్రామస్తులకు తెలియజేశారు. అలాగే దోమలు, ఈగలు పెరగకుండా, విష జ్వరాలు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కిష్టాపూర్ గ్రామపంచాయతీ నందు ప్లాస్టిక్ వ్యర్థాలు పడవేసిన షాప్ యజమానికి 2000 రూపాయల జరిమానా విధించడం జరిగింది. గ్రామాల్లో ప్రతిరోజు డ్రై డే పాటించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవగాహన సదస్సుల ద్వారా ప్రజలను అప్రమత్తం చేయాలని పంచాయతీ కార్యదర్శులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, ఎంపీఓ శ్రీపతి బాబురావు, గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

చించోడు అభిమన్యు రెడ్డికి రాఖీ కట్టిన సోదరీమణులు

మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి: తెలంగాణ రాష్ట్రంలో రాఖీ పండుగను పురస్కరించుకుని గురువారం రోజు జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండలం చోక్కంపేట్ గ్రామానికి చెందిన మహిళలు వారి స్వగృహంలో యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డికి రాఖీలు కట్టి మిఠాయి తినిపించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అభిమానంతో,తనకు ప్రేమతో రాఖీలు కట్టిన సోదరీమణులకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రతి ఒక్కరూ సోదర బహంతో కలిసిమెలిసి ఉండాలని కోరారు..

ఆర్డీవో వాహనం బైకును ఢీకొనగా ఇద్దరి పరిస్థితి విషమం

- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఒకరు మృతి
- వాహనం ఢీకొని రోజులు గడుస్తున్న ఇంకో వ్యక్తిని పట్టించుకోని ఆర్డీఓ


తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ డివిజనల్ అధికారి మరియు
సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ కార్యాలయము
భూపాలపల్లి డివిజన్ జిల్లా, జయశంకర్ భూపాలపల్లి
OFFICE OF THE REVENUE DIVISIONAL OFFICER
SUB DIVISIONAL MAGISTRATE
BHUPALPALLY DIVISION JAYASHANKAR BHUPALPALLY

భూపాలపల్లి, నేటిధాత్రి: పరకాల–భూపాలపల్లి కొంపెల్లి క్రాస్ ప్రధాన రహదారి పై గత నెల జూన్ 23న ఉదయం సుమారు 10 గంటల సమయంలో భూపాలపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి మంగీలాల్ వాహనం బైకును ఢీ కొట్టడంతో ఇద్దరి పరిస్థితి విషమం. పుల్లూరాయపల్లి కి చెందిన సంపత్ ఆర్టీసీ డ్రైవర్,గుడాల ఎల్లయ్య తీవ్ర గాయాలు ఒకరి పరిస్థితి విషమంగా కాగా వారిని జిల్లా వంద పడకల ఆసుపత్రికి తరలించి పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ లోని అజర ఆసుపత్రికి తరలించారు. వెనుకాల కూర్చున్న ఎల్లయ్య చికిత్స పొందుతూ మృతి చెందారు.సంపత్ ను అజారా ఆసుపత్రిలో పది రోజులపాటు చికిత్స చేశారు.అనంతరం హైదరాబాద్ కు తరలించారు అక్కడ ఒక 19 రోజులు అక్కడి డాక్టర్లు చికిత్స ను అందించి మీ పేషంటుకు సంబంధించిన ఆర్టీసీ సంస్థ భీమా ఇప్పటివరకు అయిపోయిందని అనడం తో దిక్కు తోచని పరిస్థితి లో కంపెనీ ఆసుపత్రికి చికిత్స చేయిస్తున్నారు. ఇదంతా జరుగుతున్న వాహనం ఢీకొట్టిన ఆర్డీఓ మాత్రం ఇప్పటివరకు అతని గురించి కానీ అతని ఆరోగ్య పరిస్థితి కానీ ఇంక్వైరీ కాని చేయలేదు బాధితుడు సంపత్ కుటింబికులు చెపుతున్నారు. ఇప్పటికయినా మెరుగయిన వైద్యం అందిస్తే మా భర్త బ్రతుకుతాడాని కోరుచున్నాను. కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు ఇప్పటికైనా ఆర్డీవో మంగీలాలు స్పందించి మా కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలి

జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టీ షర్ట్ బహుకరణ

నర్సంపేట, నేటిధాత్రి: నర్సంపేట మండలంలోని మాదన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ కన్వీనర్ పింగిలి కవిత రెడ్డి,ఆ పాఠశాల గణిత ఉపాధ్యాయురాలు సుధావాణి ఉచితంగా టీ షర్ట్స్ బహూకరించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలూరు రామచంద్రు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెడి ఫౌండేషన్ కన్వీనర్ పింగిలి కవితరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులను ప్రోత్సహించడం సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం జేడీ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమని అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలూరి రామచంద్రు మాట్లాడుతూ మానవసేవే – మాధవసేవ ప్రార్థించే పెదవుల కన్నా – సాయం చేసే చేతులు మిన్న నానుడిలను నిజం చేస్తూ సంస్థ సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు వారికి సరైనటువంటి వనరులు కల్పించినట్లయితే మంచి క్రమశిక్షణ కలిగిన భావి భారత పౌరులుగా తయారవుతారన్నారు. జేడీ ఫౌండేషన్ లో జేడీ అంటే జాయిన్ ఫర్ డెవలప్మెంట్. సెల్ ఫోన్ వద్దు పుస్తకాలు ముద్దు అనే నినాదంతో లైబ్రరీలకు పుస్తకాలను బహుకరించడం సమాజ సేవా కార్యక్రమాలు చేయడం సంస్థ ఉద్దేశం అన్నారు. కృష్ణమూర్తి,మహేందర్ రెడ్డి, చంద్రమౌళి లు ఫౌండేషన్ సేవలను కొనియాడారు. 80 మంది విద్యార్థులకు రూ.15 వేల విలువైన టీ షర్ట్స్ లను బహూకరించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ఉపాధ్యాయులు అర్చన, అశోక్, లీలా, విశాల,పిఈటీ సంతోష్,విద్యార్థులు పాల్గొన్నారు.

వర్షం తో రాష్ట్ర ఫుట్బాల్ ఛాంపియన్షిప్ మిస్సయిన మెదక్ టీం

- టాస్ తో గెలిచిన నిజాంబాద్ మహిళా జట్టు,
- అద్భుత ఆట తిను ప్రదర్శించిన మెదక్ జట్టు,,,,
- రాష్ట్ర ఫుట్బాల్ మహిళల పోటీలలో అత్యధిక గోలు సాధించిన మెదక్,
- జాతీయస్థాయిలో కూడా ఇదే దూకుడు,
- మెదక్ ఫుట్బాల్ అసోసియేషన్ సెక్రెటరీ నాగరాజు ఉపాధ్యక్షుడు సత్యనారాయణ

రామయంపేట్ (మెదక్), నేటిధాత్రి: రాష్ట్ర ఫుట్బాల్ మహిళల పోటీలలో మెదక్ జట్టు హాట్ ఫేవరెట్ గా ఫైనల్ కు చేరుకోవడం ప్రథమ స్థానం తప్పనిసరిగా సాధించడం ఖాయమని ఫైనల్కు చేరుకున్న మెదక్ జట్టు నిజాంబాద్ తో ఐదు నిమిషాలు ఆట ప్రారంభించగానే భారీగా వర్షం కురవడం బాల్ కదలక పోవడం వల్ల రెండు జట్లను ఆట ఆపివేసి షూట్ అవుట్ ఇవ్వవలసింది కానీ సాధ్యం కాదని రెఫరీలు టోర్నమెంట్ కమిటీ టాస్ వేయడంతో నిజాంబాద్ టాస్ గెలవడంతో మొదటి స్థానాన్ని సాధించింది కానీ దురదృష్టం మెదక్ టీమును వెంటాడడం చాలా బాధాకరమైన విషయమని శక్తిసామర్థ్యాలతో గెలుపును నిర్ణయించవలసిన సమయంలో వర్షం ప్రభావంతో టాస్ తో విజయాన్ని కోల్పోవడం మెదక్ మహిళల జట్టు తీవ్ర నిరాశకు గురిచేసింది సత్తా ఉండి కూడా టాస్ పై ఓడిపోవడం జట్టు సభ్యులు బాధకు గురయ్యారు ఒక ప్రకటనలో మెదక్ ఫుట్బాల్ అసోసియేషన్ సెక్రెటరీ నాగరాజు మాట్లాడుతూ ఇది దురదృష్టకరమైన సంఘటనని అదృష్టం నిజాంబాద్ ను వరించడం తమను కూడా బాదకుగురేసిందని తెలిపారు మెదక్ ఫుట్బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ మెదక్ మహిళల టీం చూపిన సత్తా జాతీయ స్థాయిలో కూడా విజయానికి బాట వేస్తుందని అన్నారు మెదక్ జిల్లా టీం నుండి ఎక్కువ క్రీడాకారులను జాతీయ జట్టులో ఎంపిక చేస్తే ముందు ముందు విజయాలు మన సొంతం అవుతాయన్నారు రాష్ట్ర జట్టు లో మెదక్ మహిళలను టీం నుండి ఎక్కువ క్రీడాకారులను ఎంపిక చేయాల్సి ఉందని దీన్ని పరిశీలకులు గమనించాలని కోరుతున్నట్టు తెలిపారు రాష్ట్ర ఫుట్బాల్ అసోసియేషన్ సెక్రెటరీ పాల్గుణ మెదక్ టీం ఆట తీరును ప్రశంసిస్తూ నైతిక విజయం మెదక్ జట్టు దే అనడం మెదక్ మహిళల నైపుణ్యత నిదర్శనం అని ఆయన అన్నారు

ఋణమాపి రాని రైతులకు వెంటనే ఆంక్షలు లేకుండా ఋణమాపి చేయాలి

భద్రాచలం, నేటిధాత్రి: దుమ్ముగూడెం బుధవారం ఈరోజు పార్టీ రైతుసంగం ఆధ్వర్యంలో మండలంలోని ఋణమాపి కానీ రైతులకు వెంటనే ఋణమాపి చేసి తక్షణమే వారికి తిరిగి పంటరుణాలు ఇచ్చేవిధంగా ప్రభుత్వం చరియలు తీసుకోవాలనే డిమాండ్ తో మండలంలోని ఋణమాపి కానీ రైతులు పార్టీ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గారు పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాతారావు గారి పిలుపుమేరకు మండలకేంద్రమైన లక్ష్మీనగరం ప్రదానరహదారిపై ర్యాలీగా వెళ్లి బ్యాంక్ ఎదురుగా రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో ధర్నా కార్యక్రమం చేశారు.రైతులకు పూర్తీ గా రెండు లక్షల రూపాయిలు షరతులు లేకుండా చేయాలని, రైతులకు రైతు భరోసా 15.000 రూపాయిలు ఇవ్వాల ని నినాదాలు చేస్తూ రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా జరిగిన రాస్తారోకో ను ఉద్దేశించి పార్టీ మండల అధ్యక్షులు అన్నె సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని బ్యాంకు లలో ఋణమాపి కొరకు 5843 మంది రైతులు అర్హులుకాగా వారిలో కేవలం 3451 మంది మాత్రమే ఋణమాపి జరిగింది అని ఇంకా ఋణమాపి కానీ రైతులు 2391మంది ఉన్నారని అంటే ఇంకా 40 శాతం ఋణమాపి కావలసి ఉన్నదని ఒక మండలంలోనే ఇంతమందికి ఋణమాపి కాలేదంటే ఇకరాష్ట్రవ్యాపితంగా ఎంతమందికి ఋణమాపి కాలేదో అర్థం అవుతుంది అని ఋణమాపి కానీ రైతులకు ఎప్పుడుఋణమాపి చేస్తారో అనికూడా ప్రభుత్వం స్పష్టమైన మాటచెప్పటం లేదని ఎన్నికలముందు వెంటనే వెళ్లి రెండులక్షల రుణం తెచ్చుకోండి మేము అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9కల్లా ఋణమా పిచేస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత మళ్ళీ ఆగస్టు 15కల్లా వందశాతం ఋణమాపి చేస్తామని మరోసారి రైతులను మోసానికి గురిచేసేవిధంగా మాయమాటలతో మొసంచేసారని ఆగస్టు 15 న స్వాతంత్ర్య దినోత్సవం నాడు వైరాలో జరిగిన బహిరంగసభలో భాద్యతకల పదవిలో ఉండి రైతులందరకు ఋణమాపిచేసామని అబద్ధపు మాటలతో రైతులను మోసానికి గురిచేసారని ఋణమాపి జరిగింది కదా అని బ్యాంక్ వద్దకు వెళ్లి అడుగగా సగమంది అన్నదాతలకు నిరాశే ఎదురైంది అని ఋణమాపి పేరుతో రైతుబంధును బంధుపెట్టారని మేము అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు 15వేల రూపాయలు రైతుబంధు(రైతు భరోసా)ఇస్తామనిచెప్పి ప్రజాభిప్రాయ సేకరణపేరుతోటి రైతుబంధును బంధు పెట్టారని ఇటు రైతుబంధురాక రైతురుణమాపికాక రైతులు నానాఅవస్థలు పడుతుంటే ప్రభుత్వ పెద్దలు అయిన ముఖ్యమంత్రి మంత్రులు రైతులను అయోమయంకుగురి అయ్యేవిధంగా పొంతనలేని మాటలు మాట్లాడుతున్నారని ఋణమాపి కానివాళ్లు మళ్ళీ అధికారులకు దరకాస్తూలు ఇవండి అని కాలయాపనచేసేమాటలు మాట్లాడుతున్నారు అని అసలు ఋణమాపిచేయాలంటే రైతుల యొక్క అర్హతలాన్ని బ్యాంక్ వారివద్ద ఉంటాయని ప్రభుత్వం కావాలనే ఈ దరకాస్తూ చేసుకోండి అనే మాట చెప్పుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు ఇచినమాటప్రకారం అందరికి రెండులక్షల ఋణమాపి జరిగేవరకు ఋణమాపి కానీ రైతుల పక్షానవుండి %దీ=ా%పార్టీ పోరాటం చేస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమం లోమండల కార్యదర్శి కణితి రాముడు,అధికార ప్రతినిధి %వీణ% జాని పాషా. సోషల్ మీడియా అద్యక్షులు దామెర్ల శ్రీనివాసరావు,సీనియర్ నాయకుడు కొత్తూరి సీతారామారావు. నోముల రామిరెడ్డి,బొల్లి వెంకట్రావు, దన్ని అప్పారావు, పోడియం సుబ్బారావు, మడకం రామారావు,కుర్సం సోమయ్య, మోతుకూరి,శ్రీకాంత్,కటిబోయిన వెంకటేశ్వర్లు,సరియం సీతారాం, నుప సీతయ్య,జంజూరి జయసింహ, జెట్టి రామకృష్ణ,గోసంగి కిరణ్,జిలకర గంగరాజు, జంగిటి రాము,కల్లూరి కామేశ్వరరావు,బొల్లి శేఖర్,కుమ్మరికుంట సూర్య యాదవ్,శ్యామల పాపారావు, అజ్మీరా రమేష్,బాణోత్ నాగేశ్వరావు,కాటిబోయిన శ్రీను,బుద్దుల ప్రసాద్,రాయపూడి అనిల్,తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ కు వ్యతిరేకంగా 2కే రన్

MANGAPET POLICE
RUN FOR SAY NO TO DRUGS
SAY NO TO DRUGS
HOPE
29 AUGUST 2024

మంగపేట, నేటిధాత్రి: మంగపేట పోలీస్ మరియు హెూప్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో ఆగస్టు 29 న డ్రగ్స్ నిర్మూలనకై 2కె రన్ ఫర్ సే నో టు డ్రగ్స్ కార్యక్రమం కోసం పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై టి . వి.ఆర్ సూరి మాట్లాడుతూ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు ,అలాగే పాల్గొన్న ప్రతి ఒక్కరికి ..టీ షర్టు, పార్టిసిపేషన్ సర్టిఫికెట్, ప్రథమ ద్వితీయ బహుమతులు కూడా అందించబ డతాయి అని తెలిపారు కావున అందరూ పాల్గొనీ 2 కె రన్ విజయవంతం చేయాలని కోరారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలపైన ఎంఈఓ తక్షణమే చర్యలు తీసుకోవాలి



పరకాల, నేటిధాత్రి: అధిక ఫీజీలు వసూలు చేస్తున్న లిటిల్ ఫ్లవర్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ పరకాల మండల కమిటీ అధ్యక్షులు మడికొండ ప్రశాంత్ ఆధ్వర్యంలో రికార్డ్ ఆసిస్టెంట్ ఏస్తేరుకి వినతిపత్రం అందజేయడం జరిగింది.పరకాల పట్టణంలో నిర్వహించబడుతున్న లిటిల్ ఫ్లవర్ పాఠశాల ఆవరణంలో కనీసం గ్రౌండ్ లేకపోవడం,తరగతి గదులు ఇరుకుగా ఉండడం,రేకుల షెడ్లలో తరగతులు నిర్వహించడం,విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి విద్యా పేరుతో అధిక ఫీజులను వసూలు చేయడం, పాఠశాలల్లోనే పుస్తకాలు నోట్ బుక్స్ స్టడీ మెటీరియల్స్ అమ్మడం జరుగుతుందని జనావాసాల్లో స్కూలు ఉండడం వలన దాని చుట్టుపక్కల ఉండే ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.కావున దీనిపై ఎంఈఓ తక్షణమే స్పందించి ఆ పాఠశాల మీద విచారణ చేసి లిటిల్ ఫ్లవర్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో శివ,సాయి,సిద్దు,మహేష్, భార్గవ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మెడల్ సాధించిన బాడీ బిల్డర్ శ్రీకాంత్ కు సన్మానం

రామాయంపేట (మెదక్), నేటిధాత్రి: బాడీ బిల్డింగ్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించిన రామాయంపేట పట్టణానికి చెందిన శ్రీకాంత్ ను స్థానికులు సన్మానించారు. ఈనెల 17న శంషాబాద్ లో జరిగిన ఐ సి ఎన్ ఇంటర్నేషనల్ షోలో ఈ ఘనత సాధించారు. ఈ సందర్భంగా బుధవారం శ్రీకాంత్ ట్రైనర్ గా ఉన్న ఫైట్ టు ఫిట్ జిమ్ లో ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు పుట్టి రాజు, జర్నలిస్ట్ నాయకులు బసనపల్లి మల్లేశం, డాక్టర్ సతీష్, టిఆర్ఎస్ నాయకులు స్వామిలు మాట్లాడుతూ శ్రీకాంత్ బాడీ బిల్డింగ్ లో ప్రతి చూపడం రామాయంపేటకు గర్వకారణం అని అన్నారు. ఎంత సంపాదించిన, సంతోషంగా ఉండాలంటే, ఆరోగ్యంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవితం గడపాలంటే వ్యాయామం తప్పనిసరి అని అన్నారు. అలాంటి వ్యాయామంలో అత్యున్నతమైన శిక్షణ ఇస్తున్న శ్రీకాంత్ అభినందనీయుడన్నారు. పతాక విజేత శ్రీకాంత్ మాట్లాడుతూ తన విజయానికి సహకరించిన గురువులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. వ్యాయామశాల, బాడీ బిల్డింగ్ అభివృద్ధికి స్థానికులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాసుల లింగం, పూర్ణచందర్, శ్రీశైలం, శ్రీనివాస్, చంద్రశేఖర్, సంతోష్, ప్రసాద్, రంజిత్, గట్టు తో పాటు పలువురు పాల్గొన్నారు.

బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా రవికిరణ్ ఎన్నిక

శాయంపేట నేటిధాత్రి: హనుమకొండ జిల్లా శాయంపేట మండలం తహరాపూర్ గ్రామానికి చెందిన తాటికొండ రవికిరణ్ బీజేవై ఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ల మహేందర్ రవికిరణ్ బీజేపీ పార్టీకి చేసిన సేవలకు గాను రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమిస్తున్నట్లు ప్రకటించా రు.రవికిరణ్ బీజేవైఎం తహరాపూర్ గ్రామ శాఖ అధ్యక్షునిగా ఒకసారి బీజేవైఎం శాయంపేట మండల శాఖ అధ్యక్షునిగా ఒకసారి ఒకప్పటి వరంగల్ రూరల్ జిల్లా సోషల్ మీడియా కన్వినర్ గా ఒకసారి, బీజేవైఎం జిల్లా అధ్యక్షునిగా రెండు సార్లు, జి డబ్ల్యు ఎం సి 4వ డివిజన్ ఇంచార్జిగా, భూపాలపల్లి అసెంబ్లీ జాయింట్ కన్వినర్ గా సేవలు అందించారు. అంతే కాకుండా 2019 లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో తన సతీమణిని తహరాపూర్ సర్పంచ్ గా బరిలోకి దిగి గెలిపించుకున్నారు. సర్పంచ్ గా కొనసాగుతూనే జడ్పీటీసీ ఎన్నికలలో పోటీ చేసి ఓటమిని చూశారు. అంతే కాకుండా వివిధ మున్సిపల్ ఎన్నికలలో డివిజన్ ఇంచార్జిగా పని చేసి బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసారు.రవికిరణ్ మాట్లాడుతూ నా నియామ కానికి సహకరించిన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ల మహేందర్ బీజేపీ హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మరియు జిల్లా రాష్ట్ర నాయకులకు12సంవత్సరాలనుండి నాతోపాటు పార్టీ కోసం పనిచేసిన శ్రేయోభిలాషులకు శాయంపేట మండల కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు, తన మీద నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలు నెరవేర్చుతూ, పార్టీ బలోపేతా నికి కృషి చేస్తాను.

జనగామ జిల్లాలో సిటీ స్కాన్ ఏర్పాటు చేయకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తా

- అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్

జనగామ నేటిధాత్రి: జనగామ జిల్లా కేంద్రంలో జిల్లా ఆస్పత్రిలో మూడు నియోజకవర్గాల నుండి జనగామ నిరుపేద ప్రజలు అనారోగ్యం నుండి ఆరోగ్యవంతుల అవడానికి వస్తుంటారు ఇక్కడ సిటీ స్కానింగ్ సౌకర్యం లేక ప్రైవేటు స్కానింగ్ సెంటర్లకు పంపిస్తూ వరంగల్ లేదా హైదరాబాద్కు రాస్తూ రోగులను ఇబ్బందుల పాలు చేస్తున్నారు. ఇక్కడ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ కి అనేకసార్లు వినతి ఇవ్వడం జరిగింది. ఇక నిరసన కార్యక్రమాలు చేపట్టడం కూడా జరిగింది. ఎంత చెప్పినా ఆచరణ లోకి రాని సిటీ స్కానింగ్ సేవలు ఇప్పటికైనా జనగామ జిల్లా కలెక్టర్, జనగామ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వెంటనే స్పందించి సిటీ స్కానింగ్ సేవలు అందించాలి లేనిపక్షంలో పేద ప్రజల కోసం రోగుల కోసం నేను జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అను నేను మంతెన మణికుమార్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తా ప్రభుత్వానికి ఎన్నోసార్లు విన్నవించాం ఎన్నోసార్లు జిల్లా కలెక్టర్ దృష్టి కూడా తీసుకువెళ్లడం జరిగింది. గత 5 సంవత్సరాల నుండి సిటీ స్కానింగ్ సేవలు జనగామ జిల్లా ఆసుపత్రి లేవు అనే విషయాలు ఆలోచించండి ఎందుకు ఇంత జాప్యం జరుగుతుంది ఎవరిలో లోపం ఉంది అనే విషయాలపై ప్రభుత్వ అధికారులు గౌరవ అన్ని పార్టీలకు సంబంధించిన రాజకీయ నాయకులు ఆలోచించి సిటి స్కాన్ సేవలు ప్రజల్లోకి అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేస్తున్నాను.

నరసింహ స్వామిని దర్శించుకున్న “ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్’

- కుటుంబ సభ్యులతో కలిసి యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దర్శనం..
- యాదగిరిశుని సేవలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కుటుంబం..

మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి: ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ యాదగిరి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. బుధవారం యాదగిరిగుట్టకు ఎమ్మెల్యే శంకర్, అనురాధ దంపతులు తదితర కుటుంబ సభ్యులతో కలిసి ఆ యాదగిరిశున్ని దర్శనం చేసుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ నిర్వాహకులు అర్చక పూజారులు సిబ్బంది ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు స్వామి ఆశీర్వచనాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మీడియాతో మాట్లాడుతూ.. లక్ష్మీ నరసింహ స్వామి కటాక్షంతో నియోజకవర్గ ప్రజలు అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు చెప్పారు. ఎంతో మహిమాన్వితం కలిగిన యాదగిరిగుట్టపై వెలసిన శ్రీలక్ష్మి సమేత నరసింహస్వామిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం అని తెలిపారు. స్వామివారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకోవడం జరిగిందని ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన ఎంతో బ్రహ్మాండంగా కొనసాగుతుందని పేద ప్రజలకు పట్టేడన్నం పెట్టి ఆకలి తీర్చడంతో పాటు మౌలిక సదుపాయాల రూపకల్పనకు ప్రాధాన్యతను ఇస్తూ విద్యా వైద్యం ఉపాది తదితర సంక్షేమ అభివృద్ధి ఫలాలను అందించడంలో ముందున్నారని అన్నారు. గెలిచిన అతికొద్ది కాలంలోనే ప్రజల మనసును దోచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం దశలవారీగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతున్నారని అన్నారు. లక్ష్మీనరసింహుని ఆశీస్సులతో సకాలంలో వర్షాలు కురిసి ప్రజలందరూ సుభిక్షంగా వ్యవసాయం సస్యశ్యామలంగా ఉండాలని ఆ దేవుని కోరుకున్నట్టు చెప్పారు..

నూతన ప్రభుత్వ కార్యాలయాలకు ఎమ్మెల్యే కృషి

నడికూడ, నేటిధాత్రి: మండలం కేంద్రంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకా ష్ రెడ్డి ఆదేశానుసారం నడికూడ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు తాళ్ళ నవీన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నూతన ప్రభుత్వ కార్యాలయాల కోసం ప్రభుత్వ స్థలాల వద్ద పిచ్చి మొక్కలను,చెట్లను బండరా ళ్లను జేసీబి సాయంతో తొలగించి చదును చేస్తున్నామని తాళ్ల నవీన్ తెలిపారు తర్వాత మాట్లాడుతూ పరకాల నియోజకవర్గానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే కావడం నియోజ కవర్గ ప్రజల అదృష్టం నడికూడ మండ ల అభివృద్ధికి నిరంతరాయంగా ఎమ్మెల్యే రేవూరి అహర్నిశలు కష్టపడుతున్నారని అన్ని వర్గాల ప్రజలకు అండ దండగ ఉంటున్నారని,ఆపద వస్తే ఆదుకుం టున్నారని,ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారని,ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పోలీస్ స్టేషన్, ఎంపిడివో,హస్పిటల్ నూతన నిర్మాణానికి కష్టపడు తున్నారని ప్రజల వెన్నంటే ఉంటూ,ప్రజా బాంధవుడిగా ప్రజలకు సేవ చేస్తున్నారని, ప్రజల ఆశీస్సులు ఎమ్మెల్యే కు నిండుగా ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.

కదనరంగంలోకి దిగుతున్న బీజేపీ గణం

హైదరాబాద్,నేటిధాత్రి:

కేంద్రంలో మూడోసారి అధికారం దక్కించుకున్నాక సంస్థాగత ఎన్నికలపై బిజెపి నేతలు దృష్టి సారించారు. కమలం పార్టీలో సంస్థాగత సంగ్రామానికి సర్వం సిద్ధమైంది. దేశవ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమంతో దీన్ని ప్రారంభించబోతున్నారు. ఇప్పటికే బీజేపీ సభ్యత్వ నమోదు అభియాన్‌పై ఢిల్లీలో వర్క్ షాప్ జరిగింది. సభ్యత్వ నమోదుపై శిక్షణ ఇచ్చారు. సభ్యత్వ నమోదు విధివిధానాలు పార్టీ నాయకత్వం ప్రకటించింది. బుధవారం తెలంగాణ రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు ప్రారంభం అయ్యింది. సభ్యత్వ నమోదుకు సంబంధించి తెలంగాణలో 12 మందితో ఓ కమిటీనీ

కూడా నియమించారు. ఇందులో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులతో పాటు పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు. తెలంగాణలో సభ్యత్వాన్ని పెద్ద ఎత్తున నిర్వహించి సంస్థాగత కమిటీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ డ్రైవ్‌ను సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభించే అవకాశం ఉంది. సెప్టెంబర్ 1 నుండి సెప్టెంబర్ 25 వరకు మొదటి విడత, అక్టోబర్ 1 నుంచి అక్టోబర్ 15 వరకు రెండో విడత సభ్యత్వ నమోదు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక క్రియాశీల సభ్యత్వం నమోదును అక్టోబర్ 16 నుంచి అక్టోబర్ 31 వరకు ఉండే ఛాన్స్ ఉంది. నవంబర్ 1 నుంచి నవంబర్ 10 వరకు ప్రాథమిక, క్రియాశీల సభ్యత్వం రిజిస్టర్ తయారీ చేస్తారు. ఈసారి తెలంగాణలో దాదాపు 50 లక్షల సభ్యత్వం చేయించాలన్న లక్ష్యం దిశగా బీజేపీ ముందుకు వెళ్తోంది. మెంబర్ షిప్ డ్రైవ్ తర్వాత సంస్థాగత ఎన్నికల పక్రియ ప్రారంభం కానుంది. కింది స్థాయి నుంచి పార్టీ అంతర్గత ఎన్నికలు జరగనున్నాయి. బుత్ కమిటీ అధ్యక్షుల ఎన్నిక మొదట జరుగుతుంది. తర్వాత మండల కమిటీ, జిల్లా కమిటీ అధ్యక్షుల ఎన్నిక వరస క్రమంలో నిర్వహిస్తారు. ఆపై రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక డిసెంబర్?లో జరిగే అవకాశం కనిపిస్తోంది. దేశంలో సగానికిపైగా రాష్టాల్లో్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని ఎన్నిక పూర్తయితే జాతీయ అధ్యక్ష ఎన్నిక జరుగుతుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఎన్నికలు ఉన్న రాష్టాలకు నేరుగానే అధ్యక్షుల ఎంపిక చేస్తున్న కమల అధినాయకత్వం.. మిగిలిన రాష్టాలకు తొందరపడకుండా ఎన్నిక పక్రియ ద్వారానే అధ్యక్షుల ఎంపిక పూర్తే చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. లోక్ సభ ఎన్నికల తర్వాత బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి కిషన్ రెడ్డి రెండోసారి కేంద్రమంత్రి కావడంతో ఆయన ప్లేస్?లో కొత్త అధ్యక్షుడు వస్తారని జోరుగా ప్రచారం సాగుతోంది. పలువురి పేర్లు కూడా రేసులో ముందున్నాయని. మరికొంత మంది పేర్లు కన్ఫర్మ్ అయ్యాయని వార్తలు చక్కర్లు కొట్టాయి. అవే పేర్లతో సంస్థాగత ఎన్నికల్లోనే కొత్త అధ్యక్షుని ఎన్నిక ఉంటుందని పార్టీనేతలు అంటున్నారు.



ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత్‌దాస్‌కు ఉత్తమ ర్యాంక్

న్యూఢిల్లీ,నేటిధాత్రి:

ప్రపంచంలో అత్యుత్తమ కేంద్ర బ్యాంకర్‌గా వరుసగా రెండోసారీ ఎంపికైన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. ఇది ఆయనలోని నాయకత్వానికి లభించిన గుర్తింపుగా కొనియాడారు. ఈ ఘనత సాధించిన ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్‌కు అభినందనలు. అది కూడా రెండోసారి. ఆర్‌బీఐలో ఆయన నాయకత్వానికి; ఆర్థిక వృద్ధి, స్థిరత్వాన్ని నిర్ధరించే దిశగా ఆయన చేసిన కృషికి ఇది గుర్తింపు అని మోదీ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. అమెరికాకు చెందిన గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగ్జైన్ ఇచ్చిన ర్యాంకుల్లో శక్తికాంత దాస్‌కు అగ్రస్థానం దక్కింది. గ్లోబల్ ఫైనాన్స్ సెంట్రల్ బ్యాంకర్ రిపోర్ట్ కార్డ్స్ 2024లో శక్తికాంత దాస్‌కు 'ఏ' రేటింగ్ లభించిందని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆర్‌బీఐ వెల్లడించింది. ఏ రేటింగ్‌ను ప్రపంచంలో ముగ్గురు కేంద్ర బ్యాంక్ గవర్నర్‌లకు ఇవ్వగా.. అందులో దాస్ అగ్రస్థానం పొందారు. ద్రవ్యోల్బణం, ఆర్థికాభివృద్ధి లక్ష్యాలు, ఆర్థిక స్థిరత్వం, వడ్డీ రేట్ల నిర్వహణ ఆధారంగా కేంద్ర బ్యాంకుల గవర్నర్లకు ఏ నుంచి ఎఫ్ వరకు గ్రేడ్‌లను కేటాయించారు. అద్భుత పనితీరుకు ఏ, అధ్వాన పనితీరుకు ఎఫ్ రేటింగ్ ఇచ్చారు. ఏ? రేటింగ్ పొందిన కేంద్ర బ్యాంకర్లలో డెన్మార్క్‌కు చెందిన క్రిస్టియన్ కెటెల్ థామ్‌సన్, స్విట్జర్లాండ్ గవర్నర్ థామస్ జే జోర్డాన్ ఉన్నారు.

ఆదానీకి దాసోహమన్న మోడీ ప్రభుత్వం

హైదరాబాద్,నేటిధాత్రి:

ఆదానీ మోడీ బంధానికి నిరసనగా కాంగ్రెస్ నేడు ధర్నాలకు పిలుపునిచ్చింది. వ్యాపారస్తుల మద్దతుతో మోడీ అధికారంలోకి వచ్చారని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మధుయాష్కీ గౌడ్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆగస్ట్ 22న ఈడీ కార్యాలయాల వద్ద కాంగ్రెస్ ఆందోళన చేయాలని నిర్ణయించామని తెలిపారు. ప్రభుత్వ సంస్థలను ఆదానీకి పనికొచ్చే విధంగా మార్పు చేశారని విమర్శించారు. ఎన్డీటీవీ, అంబుజా సిమెంట్, జీవీకే గ్రూప్స్‌పై ఈడి దాడి చేస్తే.. అన్ని కంపెనీలు ఆదాని పరమయ్యాయన్నారు. ఆల్ట్రాటెక్ సిమెంట్‌పై ఆదానిపై కామెంట్ చేస్తే సీబీఐ రైడ్ చేసిందన్నారు. ఆదాని కంపెనీల్లో ఎస్‌బీఐ, ఎల్‌ఐసీ షేర్లు పెడుతున్నాయని... ఎవరి ప్రోద్బలంతో ఆదాని కంపెనీల్లో ఎస్‌బీఐ, ఎల్‌ఐసీషేర్లు పెడుతున్నదో ఎంక్వయిరీ చేయాలని డిమాండ్ చేశారు. మోడీ విదేశీ పర్యటనలో కూడా ఆదానిని తీసుకొని వెళ్లి కాంట్రాక్టులు ఇప్పిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. మోడీ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై పోరాటం చేయాలని నిర్ణయించామన్నారు. ఆదాని, అంబానీలతో వ్యాపారాలకు మోడీ అండదండలు ఇస్తున్నారని...మాట వినని కార్పొరేట్ సంస్థలను ఈడి, ఐటీలతో రైడ్స్ చేయిస్తూ బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగు రాష్టాలకు చెందిన జీవీకే గ్రూప్స్, కృష్ణపట్నం పోర్ట్ వాళ్ళని బెదిరించారన్నారు. మోడీ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈడీ కార్యాలయాల ఎదుట ఆందోళన చేస్తామని ప్రకటించారు. దేశంలోనే కాకుండా శ్రీలంక, బంగ్లాదేశ్ దేశాల్లో ఆదాని గ్రూప్స్‌కే కంపెనీ అనుమతులు ఇవ్వాలని మోడీ ఒత్తిడి తెచ్చారని ఆరోపించారు. దేశ సంపదను ఆదాని గ్రూప్స్ ద్వారా బయట దేశాలకు తరలిస్తున్నారన్నారు. మనీలాండరింగ్‌కి పాల్పడుతున్నారని మండిపడ్డారు. మోడీ, ఆదాని, సెబీ చైర్ పర్సన్ ముగ్గురు కలిపి దేశ సంపదను దోచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదాని కోసం

మోడీ, సెబీ చైర్ పర్సన్ పని చేస్తున్నారని.. దీని పరిష్కారం కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని.. అప్పుడే ఇందులో వాస్తవాలు వెలుగులోకి వస్తాయని కాంగ్రెస్ నేత వ్యాఖ్యలు చేశారు.

త 10 ఏళ్లుగా మోడీ రాజ్యాంగమైన సంస్థలను ధ్వంసం చేస్తున్నారని విమర్శించారు. ఆయన ప్రాణమిత్రులకు మొత్తం దేశాన్ని కట్టబెట్టారన్నారు. ఆదానికి పెద్ద పీట వేస్తున్నారన్నారు. మోడీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచే అదానీతో సంబంధాలు ఉన్నాయన్నారు. ఆదాని వ్యాపార అభివృద్ధికి మోడీనే కారణమని... మోడీ అవినీతిపై ఎక్కడ మాట్లాడనివ్వరన్నారు. పార్లమెంట్‌లో మైకులు కట్ చేస్తున్నారని అన్నారు. మోడీ అవినీతిపై నేడు దేశ వ్యాప్తంగా అన్ని రాష్టాల్లో్ మీడియా సమావేశాలు పెట్టామన్నారు. ప్రభుత్వ సంస్థలను అదానీ సంస్థల అభివృద్ధి కోసం వాడుకుంటున్నారని మధుయాష్కీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

రైతన్న మీ స్థైర్యం కోల్పోవద్దు

హైదరాబాద్,నేటిధాత్రి:

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ హామీ బూటకమని.. రుణమాఫీ మొత్తం దగా, మోసమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం చెబుతున్నవి అర్ధసత్యాలు, అసత్యాలన్నారు. రుణమాఫీ పేరుతో రైతులకు కుచ్చు టోపీ అని మండిపడ్డారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వ తీరును ఎండగడుతూ..గురువారం అన్ని మండల కేంద్రాల్లో రైతుల ధర్నాలు ఉంటాయి. రేపటి ఆందోళనలు మొదటి అడుగు మాత్రమే. రైతులపై కేసులు ఉపసంహరించు కోవాలన్నారు. రుణమాఫీ చేయనందుకు ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకాలు చేస్తామని కేటీఆర్ వెల్లడించారు. ఎప్పటిలోగా రుణమాఫీ పూర్తి చేస్తారో చెప్పాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రూ.2 లక్షలు రుణమాఫీ చేశామని మంత్రి తుమ్మల చెప్పారు. రుణమాఫీపై ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్నారని.. రుణమాఫీపై రైతులకు ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆగ్రహంతో రగిలిపోతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ జరగక రైతులు రోడ్డెక్కుతున్నరు.. ఏ పత్రిక, ఛానల్ చూసినా ఇవే వార్తలు కనిపిస్తున్నాయి. ఆందోళన చేస్తున్న రైతులపై ఏడేళ్లు, రెండేళ్లు శిక్షలు పడే కేసులు పెడుతూ మరోవైపు అందరికి రుణమాఫీ అయిందని సీఎం సంబరాలు చేసుకుంటున్నారని కేటీఆర్ విమర్శించారు. రూ.31 వేల కోట్లు మాఫీ చేశామని సీఎం చెబుతున్నారు. రుణమాఫీపై మంత్రులు తలోమాట మాట్లాడుతున్నారు. సాంకేతిక కారణాలతో మాఫీ కాలేదని మంత్రులు చెబుతున్నారు. భట్టి చెప్పిన లెక్కలు వింటే రుణమాఫీ వట్టిదేనని తేలిపోయింది. మాఫీ ఎట్లా ఎగ్గొడదామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తుగడలు వేస్తుందని.. అసలు రుణమాఫీపై ప్రభుత్వానికి స్పష్టత ఉందా..లేదా.. అని కేటీఆర్ ప్రశ్నించారు. మాఫీ 30 శాతం, కాంగ్రెస్ మోసం 100 శాతమన్న ఆయన ఇది రైతు స్వరాజ్యం కాదు.. ఏడిపిస్తున్న రాజ్యమని ధ్వజమెత్తారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా బీఆర్ఎస్ ఉన్నంతకాలం రైతులకు అండగా ఉంటుందని, రైతులు స్థైర్యం కోల్పోవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. చ్చి మోసగాళ్ల ప్రభుత్వం ఇదని.. 49 వేల కోట్ల వ్యవసాయ రుణాలున్నాయని చెప్పింది మీరా..కాదా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కేటీఆర్.. ప్రభుత్వం రుణమాఫీ పేరుతో కేవలం రూ.7500 కోట్లతో సరిపెట్టాలని చూస్తున్నట్టుందన్నారు. లక్షల మంది రైతులను మోసం చేసిన ఈ ప్రభుత్వాన్ని ఏం చేయాలి..? సీఎం తడిగుడ్డతో రైతుల గొంతు కోసిండు. ప్రజల దృష్టి మళ్లించేందుకు సీఎం రేవంత్ బజారు భాష మాట్లాడుతున్నారు. కేసీఆర్‌ను తిడితే సంబరపడే కొన్ని మీడియా సంస్థలున్నాయి. మొత్తం రుణమాఫీ చేసే వరకు ప్రభుత్వాన్ని వెంటాడుతామని కేటీఆర్ హెచ్చరించారు.

జన్వాడ ఫామ్‌హౌజ్ నీది కాకుంటే యాగీ ఎందుకు చేశావ్

- పేదల ఇళ్లను కాదు..దొరబాబుల ఇళ్లను హైడ్రా కూల్చాలి
- పార్టీలోకి ఎవరు వచ్చినా చేర్చుకుంటామన్న బండి

హైదరాబాద్,నేటిధాత్రి:

జన్వాడ ఫామ్ హౌస్ కేటీఆర్‌ది కాకుంటే గతంలో రేవంత్ రెడ్డిపై ఎందుకు కేసు నమోదు చేశారో చెప్పాలని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఆ సమయంలో ఫామ్ హౌస్ సొంతం.. ఇప్పుడు లీజు తీసుకున్నారా అని కెటిఆర్‌ను నిలదీశారు. అక్రమంగా నిర్మించిన ఫామ్ హౌస్‌ల కూల్చివేతను సమర్థించారు. గజాల్లో కట్టిన ఇళ్లను హైడ్రా అధికారులు కూల్చివేస్తున్నారని తెలిపారు. భారీ భవన యజమానులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రా కలెక్షన్ల కోసమేనని బండి సంజయ్ ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై బండి సంజయ్ విమర్శలు చేశారు. ఆయన ఒక్కడే అమాయకుడు అనేలా మాట్లాడుతున్నారని

మండిపడ్డారు. మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల కోసం డబ్బులు పంపాలని సీఎం రేవంత్ రెడ్డికి హైకమాండ్ టార్గెట్ విధించిందని సంచలన ఆరోపణలు చేశారు. ఆ క్రమంలో హైడ్రా ఆవిర్భవించిందని గుర్తుచేశారు. భారతీయ జనతా పార్టీలో చేరికలకు సంబంధించి కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ సిద్దాంతాలు నచ్చి, ఎవరొచ్చినా సరే స్వాగతిస్తామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి హరీశ్ రావు, మిగతా నేతలు ఎవరొచ్చినా సరేనని అన్నారు. హరీశ్ రావు పార్టీ మార్పు గురించి గత కొంతకాలంగా చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి పేరును బండి సంజయ్ ప్రస్తావించడం ప్రాధాన్యం సంతరించుకుంది. రాజ్యసభ ఎన్నికల్లో పోటీకి బీఆర్ఎస్ పార్టీ ఎందుకు దూరంగా ఉందని బండి సంజయ్ ప్రశ్నించారు. ఇది కాంగ్రెస్ పార్టీకి లాభం చేసేందుకు కాదా అని అడిగారు. లిక్కర్ కేసులో అరెస్టైన కవిత బెయిల్ కోసం అభిషేక్ మను సింఘ్వీ తీవ్రంగా కృషి చేశారని.. అందుకోసం ఆయనను రాజ్యసభకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పంపిస్తున్నాయని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ.. కేసీఆర్ చెప్పినట్టే నడుస్తోందని బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. మరికొన్ని రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం అవడం ఖాయం అని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం ఉందని, అందుకోసమే విగ్రహాల గొడవ తెరపైకి తీసుకొచ్చారని కేంద్రమంత్రి బండి సంజయ్ గుర్తుచేశారు. ఆరు గ్యారంటీల అమలు గురించి ఎక్కడ ప్రశ్నిస్తామోనని ముందుగా విగ్రహాల అంశాన్ని తీసుకొచ్చారని మండిపడ్డారు. సచివాలయం ముందు మాజీ ప్రధాని వాజ్ పేయి విగ్రహం నెలకొల్పాలని తమకు ఉంది. ప్రజా సమస్యల పరిష్కరించడం మంచిదని సూచించారు. విగ్రహాల అంశాన్ని పక్కనపెట్టి, పరిపాలనపై దృష్టిసారించాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు.

నిగ్రహం కోల్పోతున్న నేతలు !

నేటిధాత్రి డెస్క్:

విగ్రహాల సంగతి ఎలా ఉన్నా..నేతలకు నిగ్రహం ఉండాలి. మాట్లాడేప్పుడు నిగ్రహంతో మాట్లాడాలి. ఏదిపడితే అది మాట్లాడడం సరికాదు. భాషను పరిమితి మేరకు ఉపయోగించాలి. మరీ ముఖ్యంగా అధికారంలో ఉన్నప్పుడు కొంత నిగ్రహంగా మాట్లాడాలి. ఎన్నికల సమయంలో ప్రచారం కోసం భాషను ఇష్టానుసారం ఉపయోగిస్తున్నారు. వాడరాని పదాలన్నీ వాడేస్తున్నారు. సరే ఎన్నికల ప్రసంగం కాబట్టి వదిలేద్దామని అంతా అనుకుంటారు. కానీ అధికారంలో ఉన్నా..విపక్షంలో ఉన్నా నేతలు తమ మాటల్లో తప్పులు, బూతులు, ఇతరత్రా వాడకూడని పదాలు దొర్లకుండా చూసుకోవాలి. ఎదుటివారి మీద ఎంతగా కోపం ఉన్నా..అందుకు అనుగుణంగానే భాషను ఉపయోగించాలి. ఈ విషయంలో దివంగత వాజ్‌పేయ్ ప్రసంగాలు ఆదర్శంగా తీసుకోవాలి. ఆయన ఎప్పుడూ పరుషంగా మాట్లాడిన సందర్భాలు లేవు. విమర్శలను కూడా సుతిమెత్తగా చేసేవారు. ఒకవేళ ఎవరైనా తనపై విరుచుకు పడ్డా..ఆయన అంతకు మించిన సంయమనంతో సమాధానం చెప్పేవారు. ఒకవేళ పరుషపదజాలంతో ఎవరైనా దూషిస్తే..మీకు ఇది ఉచితం కాదని సున్నితంగా హెచ్చరిక చేసేవారు. మొన్నటి ఎన్నికల సమయంలో ఎపి సిఎంగా ఉన్న జగన్, ఆయన అనుచరులు కూడా బూతులు మాట్లాడారు. తాము పదవుల్లో ఉన్నామన్న జ్ఞానం లేకుండా మాట్లాడారు. ఇలాంటివి ప్రజలు గుర్తిస్తారు. అలాగే హర్షించరని కూడా గుర్తించాలి. ఇప్పుడు తెలంగాణలో విగ్రహాల గొడవ నడుస్తోంది. గతంలో కూడా ఇలాంటిదే నడిచింది. పాలకులకు విగ్రహాల మీద ఉన్న శ్రద్ధ.. ప్రజల సమస్యలపైన లేదు. తెలంగాణ ఎన్నో సమస్యలను ఎదుర్కొంటోంది. ఇంకా వాటిని కాంగ్రెస్ గుర్తించనే లేదు. వాటిపైన దృష్టిని కాస్తా ఇప్పుడు విగ్రహాల మీదకు మరల్చారు. ఎదుటి వారితో సై అంటే సై అనేలా మాటల తూటాలు పేలుతున్నారు. తాజాగా తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం వ్యవహారం ఇప్పుడు దుమారానికి కారణమయ్యింది. అక్కడ తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలను కున్నామని బిఆర్ఎస్ వాదిస్తోంది. కానీ అక్కడ రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టాలని అధికార కాంగ్రెస్ నిర్ణయించింది. నిజానికి తెలంగాణ కోసం పోరాడిన, అమరులైన వారు ఎందరో ఉన్నారు. వారెవ్వరూ విగ్రహాలు పెట్టించుకునేంత స్థాయికి రాలేదు. ఎందుకంటే నేతలు వారి త్యాగాలను గుర్తించిన సందర్భాలు లేవు. కనీసం ప్రొఫెసర్ జయశంకర్ లాంటి వారిని కూడా గుర్తించలేదు. ఇదే సందర్భంలో ఇప్పుడు రాజీవ్ విగ్రహం పెట్టాల్సిన అవసరం లేదు. అయితే స్వామి భక్తి చాటుకోవాల్సిన అవసరం కాంగ్రెస్‌లో ఎప్పుడూ ఉంటుంది. విగ్రహాలు పెట్టడం లేదా పథకాలకు పేర్లు పెట్టడం ద్వారా కాంగ్రెస్ పెద్దలను ఎప్పుడూ కొలిచే పద్దతి ఒకటి ఉంది. కాంగ్రెస్‌లో ఇలాంటి పనులు చేస్తుండాలి. లేకపోతే అధిష్ఠానం కోపానికి గురికాక తప్పదు. కాంగ్రెస్‌లో నెహ్రూ వారసులను స్మరిస్తూ పోవాలి. రేవంత్ రెడ్డి కూడా ఇలా చేయాల్సిందే. చేయకుండా ఉండలేరు కూడా. అందుకే తెరపైకి రాజీవ్ విగ్రహం వచ్చి చేరింది. గతంలో వైఎస్ కూడా ఇలాగే చేశారు. చంద్రబాబు హయాంలో ఉమ్మడి ఎపిలో రాజధానిగా ఉన్న హైదరాద్ నెక్లెస్ రోడ్డును అందంగా తీర్చి దిద్దారు. పార్కులు కట్టారు. ఇలా ప్రసాద్ ఐ మాక్స్ పక్కన చక్కని సర్కిల్ ఏర్పాటు చేసి, పూలవనంగా తీర్చి దిద్దారు. వైఎస్ సిఎం అయ్యాక అక్కడ ఇందిరాగాంధీ విగ్రహం పెట్టారు. ఇప్పుడు అక్కడ ఆ విగ్రహం ఉంది. విమానాశ్రయానికి రాజీవ్ పేరు పెట్టారు. క్రికెట్ స్టేడియానికి కూడా రాజీవ్ పేరు పెట్టారు. ఇలా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే స్వామిభక్తి చాటుకునేందుకు ఇలాంటి పనులన్నీ చేస్తూ పోవాలి. ఈ క్రమంలోనే ఇప్పుడు రేవంత్ వంతు వచ్చింది. అందుకే సచివాలయం ఎదుట రాజీవ్ విగ్రహం పెట్టాలని తనవంతుగా భక్తిని చాటుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఈ నిర్ణయాన్ని సహజంగానే బిఆర్ఎస్ వ్యతిరేకించింది. తాము మళ్లీ అధికారంలోకి రాగానే విగ్రహాన్ని తొలగిస్తామని, రాజీవ్ పేరు ఉన్న విమానాశ్రయానికి లోకల్ లీడర్ల పేరు పెడతామని కెటిఆర్ ఘాటుగానే హెచ్చరించారు. రాజీవ్‌కు తెలంగాణకు సంబంధమేమిటని ప్రశ్నించారు. ఈ క్రమంలో సిఎం రేవంత్ రాజీవ్ జయంతి సభ వేదుకగా ఘాటు విమర్శలు చేశారు. రాజీవ్ విగ్రహం పెడితే తొలగిస్తామని కొందరు మాట్లాడుతున్నారు, 'చేతనైతే ఆ విగ్రహాన్ని టచ్ చేయండి.. అంతు చూస్తాం' అని సిఎం రేవంత్‌రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. అధికారం పోయినా బిఆర్ఎస్ నాయకుల్లో కొందరికి అహంకారం తగ్గడం లేదని కూడా మండిపడ్డారు. పనిలోపనిగా సచివాలయం ఎదుట కెసిఆర్ విగ్రహాన్ని పెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. పదేళ్లు అధికారంలో ఉన్న మీరు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు పెట్టలేదని కూడా బిఆర్ఎస్‌ను ప్రశ్నించారు. పదేళ్లలో ఏనాడూ విగ్రహం పెట్టాలన్న ఆలోచన రాని వాళ్లకు ఈరోజు రాజీవ్ విగ్రహాన్ని పెడితే ప్రశ్నించే నైతిక హక్కు లేదని అన్నారు. డిసెంబర్ 9వ తేదీలోపు సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం కూడా పెడతామని సిఎం రేవంత్ ప్రకటించారు. ఈ విగ్రహాన్ని సచివాలయం లోపలే పెడతామని కూడా స్పష్టం చేశారు.

రాజీవ్ విగ్రహాన్ని ముట్టుకోకముందే ఏమవుతుందో చూపిస్తాం అంటూ..కొంచెం పరుష పదజాలంతోనే విమర్శలు చేశారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ముట్టుకోకముందే ఏమవుతుందో చూపిస్తామని హెచ్చరించారు. బిఆర్ఎస్ నాయకులు విచక్షణ కోల్పోయి అర్థం పర్థం లేని మాటలు మాట్లాడితే తెలంగాణ సమాజం సామాజిక బహిష్కరణ చేస్తుందని హెచ్చరించారు. రాజీవ్‌గాంధీ దేశం కోసం ప్రాణత్యాగం చేశారని కొనియాడారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని మంగళవారం ప్రారంభించాలని ముందుగా నిర్ణయం తీసుకున్నా మని, కానీ, ఇంకా కొన్ని పనులు మిగిలి ఉండటం మూలంగా దానిని వాయిదా వేసుకున్నామని తెలిపారు. రాజీవ్ గాంధీ విగ్రహం అమరవీరుల జ్యోతి పక్కన ఉండటం సముచితం అనికూడా సమర్థించుకున్నారు. అలాగే రాజీవ్ దేశానికి చేసిన సేవల గురించి కూడా ప్రస్తావించారు. చివాలయం ముందు దొంగలకు, తాగుబోతులకు స్థానం లేదని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి విమర్శలు కూడా చేశారు. ఇదే సందర్భంలో పలు విమర్శలు కూడా చేశారు. ఎన్నికల సమయంలో ఇలాంటి భాష వాడితే తప్పులేదు. కానీ ఇప్పుడు ఇలాంటి భాష అవసరం లేదు. అలాగే రాజీవ్ విగ్రహం కూడా అవసరం లేదు. సచివాలయం ముందు ఇంకెవరిదైనా... లేకపోతే ప్రొఫెసర్ జయశంకర్ లాంటి వారి విగ్రహం పెట్టివుంటే హుందాగా ఉండేది. తెలంగాణ ఆకాంక్షలకు అనుగుణంగా ఉండేది. రాజీవ్‌కు ఇప్పుడు కొత్తగా ఇవ్వాల్సిన గౌరవం ఏమీ లేదు. ఆయనకు దక్కాల్సిన గౌరవం దక్కింది. అదే సందర్భంలో సిఎంగా ఉన్న రేవంత్ రెడ్డి నిగ్రహంతో ఉండాలి. పరుషంగా మాట్లాడడం వల్ల సిఎం హుందాతనాన్ని కోల్పోతారు. ఇదికూడా గమనించాల్సి ఉంది.

అందాల తారగా దీక్షిత

పీపుల్ ఛాయిస్ టైటిల్ విన్నర్ దీక్షిత

హైదరాబాద్,నేటిధాత్రి:

మిస్టర్ అండ్ మిస్ జార్జియస్ ఆఫ్ ఇండియా సీజన్ 4 ప్రెజెంట్ సంస్థ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంస్థ భారతదేశం నుండి 80 మంది మేల్ అండ్ ఫిమేల్ కేటగిరీలో అందమైన ప్రతిభ గల వారిని ఫైనలిస్టులను ఎంపిక చేసింది. ఇందులో పీపుల్ ఛాయిస్ టైటిల్ విన్నర్ గా వరంగల్ నుండి దొనికెన దీక్షిత నిలిచింది. వరంగల్ దేశాయిపేటకు లక్ష్మి మెగా టౌన్షిప్ చెందిన దీక్షిత బొల్లికుంటలోని వాగ్దేవి ఫార్మసి కాలేజ్ లో బి. ఫార్మసీ చదివి ప్రస్తుతం– సాఫ్ట్వేర్ ఎంప్లాయ్ గా కాంగ్నిజెంట్ కంపెనీలో పనిచేస్తుంది. చిన్నపాటి నుండి డ్యాన్స్ లో ప్రావీణ్యం సంపాదించింది.

రేవంత్ పాపపరిహారం కోసం ప్రార్థిస్తా

- రుణమాఫీ పేరుతో దేవుళ్లపై ఒట్టేసుకున్న సీఎం
- యాదాద్రిలో ప్రత్యేక పూజలు చేయిస్తానన్న హరీష్ రావు

హైదరాబాద్,నేటిధాత్రి:

సీఎం రేవంత్ రెడ్డి చేసిన పాపం ప్రజలకు శాపం కాకుండా చూసి రక్షించాలని యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహాస్వామిని ప్రార్థిస్తామని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పాప పరిహారం కోసం, తెలంగాణ ప్రజల శ్రేయస్సు కోసం గురువారం యాదాద్రి దేవాలయం దర్శించుకొని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకులతో కలిసి పూజలు చేయబోతు న్నామని ఆయన చెప్పారు. ఈ పాపాత్ముడైన ముఖ్యమంత్రిని క్షమించు, తెలంగాణ ప్రజలపై దయ ఉంచు అని యాదగిరి నరసింహాస్వామిని వేడుకుంటామమని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఆగస్టు15 లోగా రైతులందరికి రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి యాదాద్రి లక్ష్మి నర్సింహాస్వామి మీద ఒట్టు పెట్టి మాట తప్పారు. రూ. 49 వేల కోట్ల వ్యవసాయ రుణాలు ఉన్నాయని డిసెంబర్ నెలలో చెప్పారు. కడుపు కట్టుకుంటే చాలు ఒక్క ఏడాదిలో రూ. 40 వేల కోట్ల రుణమాఫీ చేస్తానని జనవరిలో అన్నారు. కేబినెట్‌లో నిర్ణయించిన రూ. 31 వేల కోట్లు రుణమాఫీ చేస్తామని దేవుళ్ల మీద ఒట్లు పెట్టారు. మొన్నటి బ్జడెట్ కేటాయింపుల్లో రూ. 26 వేల కోట్లకు కుదించారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఆగస్టు15 నాడు రుణమాఫీ పూర్తయిందని చెప్పి రూ. 17 వేల కోట్లన్నారు. రుణమాఫీ చేశామని ముఖ్యమంత్రి చెబుతుంటే మరోవైపు మంత్రులు కాలేదు అంటున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రుణమాఫీ పూర్తిగా జరగలేదని, మిగిలిన రూ. 12 వేల కోట్లు కూడా విడుదల చేస్తామని ప్రకటించారు. మరో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 17 లక్షల మందికి ఇంకా రుణమాఫీ కాలేదని అంటున్నారు. ఇందులో ఎవరి మాట నిజమో తెలియక, రుణమాఫీ కాక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వ్యవసాయ కార్యాలయాలు, బ్యాంకులు, కలెక్టరేట్ల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. కోతల ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు, దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసేందుకు రేపు ఆలేరులో నిర్వహించే ధర్నాలో పాల్గొంటాను. రైతలందరి తరుపునా ఈ ప్రభుత్వాన్ని నిగ్గదీసి అడుగుతామని హరీశ్‌రావు తేల్చిచెప్పారు.

విధ్వంసంపై నిర్లక్ష్యం

- కోల్‌కతా కేసులో డాక్టర్ల ఆందోళ
- ఇద్దరు పోలీసులను సస్పెండ్ చేసిన ప్రభుత్వం

IF IT'S NOT SAFE AT WORK PLACE THEN WHERE

కోల్‌కతా,నేటిధాత్రి:

కోల్‌కతా కేసులో డాక్టర్ల ఆందోళ కొనసాగుతోంది. ఆర్జీకర్ ఆస్పత్రి పై అర్ధరాత్రి విధ్వంసం సృష్టించిన ఘటనలో ఇద్దరు ఏసీపీలు, ఎస్ఐలు సస్పెండ్ అయ్యారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించారన్న ఆరోపణలతో వేటు పడింది. ఆస్పత్రిపై విధ్వంసం సృష్టించిన 40 మంది దుండగులు అరెస్టు అయ్యారు. కోల్‌కతా మెడికో హత్యాచార ఘటనకు సంబంధించి డాక్టర్ల ఆందోళన కొనసాగుతోంది. అలాగే ఈ ఘటనకు బాధ్యులైన కొంతమందిపై పోలీసులు చర్యలు తీసుకున్నారు. కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటన దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున సంచాలనం సృష్టించింది. ఈ కేసులో ఇప్పటికే కొంతమందిని పోలీసులు అరెస్టు చేశారు. అయితే తాజాగా ఆర్జీకర్ ఆస్పత్రిపై అర్ధరాత్రి విధ్వంసం సృష్టించిన ఆందోళన కారులు 40 మందిని పోలీసులు అరెస్టు చేశారు. అల్లర్లలో పాల్గొన్న మరికొంది కోసం సీసీటీవీ ఫూటేజీని పరిశీలిస్తున్నారు. ఈ విధ్వంస ఘటనను పోలీసులు నిలువరించలేకపోవడంతో ఇద్దరు ఏసీపీలు, ఎస్ఐలు సస్పెండ్ అయ్యారు. ఈ కేసుకు సంబంధించి మంగళవారం సుప్రీం కోర్టులో వాదనలు జరిగాయి. ఆస్పత్రుల్లో వైద్యుల భద్రత కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసేందుకు సుప్రీంకోర్టు తొమ్మిది మంది సభ్యులతో కూడిన జాతీయ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. కోల్‌కతాలోని ఆర్జీ కర్ వైద్య కళాశాల, ఆస్పత్రిలో తీవ్ర సంచలనం సృష్టించిన జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం కేసును సుమోటోగా స్వీకరిస్తూ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. టాస్క్‌ఫోర్స్‌లో హైదరాబాద్ ఏఐజీ ఆస్పత్రుల చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ డి. నాగేశ్వర్‌రెడ్డికి చోటు కల్పించింది. పని ప్రదేశాల్లో వైద్యులపై లైంగిక పరమైన హింసను నివారించేందుకు.. వైద్యులు, నర్సులకు భద్రత, గౌరవప్రదమైన పరిస్థితులు కల్పించడానికి జాతీయ కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఎన్‌టీఎఫ్‌కు నిర్దేశిరచింది. ఈ మేరకు టాస్క్‌ఫోర్స్, తన మధ్యంతర నివేదికను మూడు వారాల్లోగా.. పూర్తిస్థాయి నివేదికను రెండు నెలల్లోగా సమర్పించాలని ఆదేశించింది. టాస్క్‌ఫోర్స్‌కు కేంద్ర క్యాబినెట్, హోంశాఖ, ఆరోగ్యశాఖ కార్యదర్శులు.. జాతీయ వైద్యమండలి (ఎన్ఎంసీ) చైర్‌పర్సన్, నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రెసిడెంట్ ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఉంటారని ధర్మానం పేర్కొంది. వైద్యులపై భౌతికదాడులు, లైంగిక హింసకు సంబంధించి వైద్యసంస్థలు తమకు తాము ఎలాంటి నిబంధనలను రూపొందించుకోకపోవడం తీవ్ర ఆందోళనకరం అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ సారథ్యంలోని త్రిసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. వైద్యుల భద్రత కోసం చట్టాలు ఉన్నాయని.. అయితే అవి వ్యవస్థాగత సమస్య (సిస్టమెటిక్ ఇష్యూస్)లను పరిష్కరించలేవు అని వ్యాఖ్యానించింది. పనిచేసే చోట వైద్యులకు భద్రతాలేమిపై సుప్రీం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ.. క్షేత్రస్థాయిలో మార్పులు తెచ్చేందదుకు మరో అత్యాచారమో.. హత్యో జరిగేదాకా ఎదురుచూడకూడదు అని కోర్టు వ్యాఖ్యానించింది. ఆర్జీకర్ ఆస్పత్రిలో హత్యాచారం, హత్యకు గురైన జూనియర్ వైద్యురాలి పేర్లు, ఫొటోలు, వీడియోలను తక్షణమే సామాజిక మాధ్యమాల్లోంచి తొలగించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. హత్యాచార ఘటనకు నిరసనగా దేశవ్యాప్తంగా ర్యాలీలు నిర్వహిస్తున్న వైద్యులు.. ఆందోళనలను విరమించి, ఎప్పటిలాగే వైద్యసేవలు కొనసాగించాలని అప్పీలు చేసింది. వైద్యుల సమ్మెతో వైద్య సేవలు అందక రోగులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొంది. 'వైద్యుల భద్రతపై భరోసా కల్పించేందుకు మేం ఉన్నాం.. ప్లీజ్ మమ్మల్ని నమ్మండి' అని వైద్యులను ఉద్దేశించి పేర్కొంది. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న

ఢిల్లీలోని ఆర్ఎంల్ ఆస్పత్రి వైద్యులు తమ సమ్మెకు ముగింపు పలికారు. జూనియర్ వైద్యురాలిపై హత్యాచార కేసును సుమోటోగా స్వీకరించడాన్ని రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ స్వాగతించింది. మరోవైపు.. ఆర్జీ కర్ ఆస్పత్రిలో ఆర్థిక అవకతవకలపై విచారణ జరిపేందుకు స్వామి వివేకానంద స్టేట్ పోలీస్ అకాడమీ ఐజీ డాక్టర్ ప్రణవ్ కుమార్ సారత్యంలో నాలుగు సభ్యులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) బెంగాల్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

పారదర్శకంగా..వేగంగా భూసేకరణ

హైదరాబాద్,నేటిధాత్రి:
రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) కోసం భూసేకరణను పారదర్శకంగా, వేగంగా చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రగతిపై కలెక్టర్లు ఏం చేస్తున్నారు.. పనుల పురోగతి ఏంటనే దానిపై రోజువారీ సమీక్ష చేయాలని ముఖ్యమంత్రి ఉన్నతాధికారులను ఆదేశించారు. భూ సేకరణ, ఇతర విషయాలపై ఎప్పటికప్పుడు తాజా సమాచారం తనకు అందజేయా లన్నారు. ఆర్ఆర్ఆర్ ప్రగతిపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణ, పనులకు సంబంధించిన వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. భూ సేకరణ వేగం పెరగాలని, ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలోని కలెక్టర్లు ఈ రహదారి విషయంలో రోజు వారీగా ఏం చేశారు..? ఏం పురోగతి సాధించారు..? దక్షిణ భాగంలో భూ సేకరణ పక్రియ ప్రారంభం,ఇతర అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతిరోజు సాయంత్రానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరాలు అందజేయాలన్నారు. భూ సేకరణలోనూ పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. సీఎస్‌తో పాటు మౌలిక వసతులు, ప్రాజెక్టుల సలహాదారు శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులతో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి ఎప్పటికప్పుడు పనుల పురోగతిని అందులో అప్‌డేట్ చేయాలని సూచించారు. ఒక సమీక్ష సమావేశానికి మరో సమీక్ష సమావేశానికి మధ్య కాలంలో పురోగతి తప్పనిసరిగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం సంగారెడ్డి, ఆమన్‌గల్, షాద్‌నగర్,చౌటుప్పల్ (189.20 కి.మీ.) మార్గానికి సంబంధించి భూ సేకరణ ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉత్తర భాగంలో ఇప్పటికే భూ సేకరణ చాలా వరకు పూర్తయినందున, దక్షిణ భాగంలోనూ ప్రారంభించాలన్నారు. ఈ రోడ్డు విషయంలో ఏవైనా సాంకేతిక, ఇతర సమస్యలుంటే కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని, అదే సమయంలో పనుల విషయంలో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆర్ఆర్ఆర్ మొత్తం మ్యాప్‌ను గూగుల్ మ్యాప్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. దక్షిణ భాగం ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లో కొన్ని మార్పుచేర్పులను ముఖ్యమంత్రి సూచించారు. భవిష్యత్ అవసరాలే ప్రాతిపదికగా అలైన్‌మెంట్ ఉండాలని, ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి అన్నారు. తాను సూచించిన మార్పులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్ర నివేదికను త్వరగా అందజేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్ సిటీకి సంబంధించి రేడియల్ రోడ్ల నిర్మాణంపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. రహదారుల నిర్మాణానికి ముందే ఎక్కడెక్కడ అవి ప్రధాన రోడ్లకు అనుసంధానం కావాలి. సిగ్నల్, ఇతర సమస్యలు లేకుండా సాఫీగా ప్రయాణం సాగేందుకు వీలుగా నిర్మాణాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రేడియల్ రోడ్లు, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్‌ల అనుసంధానానికి అనువుగా ఉండాలని, ఫ్యూచర్ సిటీలో ఏర్పాటుకానున్న వివిధ రకాల పరిశ్రమలు, సంస్థలకు ఉపయోగకరంగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన పాల్గొన్నారు.



జన్వాడ ఫామ్‌హౌజ్ కూల్చివేతపై స్టే నిరాకరణ

హైదరాబాద్,నేటిధాత్రి:
జన్వాడ ఫాంహౌస్ కూల్చొద్దంటూ ప్రదీప్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఫాంహౌస్ కూల్చివేయకుండా స్టే ఇవ్వడానికి నిరాకరించిన ఉన్నత న్యాయస్థానం.. నిబంధనల ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించింది. వాదనల సందర్భంగా హైడ్రాకు ఉన్న పరిధి గురించి చెప్పాలని ఏఏజీ ధర్మాసనం సూచించింది. హైడ్రా కూల్చివేతలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. ఇప్పటి వరకు హైడ్రా ఎన్ని కట్టడాలు కూల్చివేసింది, ప్రతి కూల్చివేతలోనూ నిబంధనలు పాటించారా? దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇవ్వాలని ఏఏజీని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిని నిర్ణయించారా? అని ప్రశ్నించింది. హైదరాబాద్ రోజురోజుకూ అభివృద్ధి చెందుతోందని, ఆక్రమణలు ఎక్కువయ్యాయని ఏఏజీ కోర్టు దృష్టికి తెచ్చారు. ఆక్రమణలకు గురవుతున్న ప్రభుత్వ భూములు, పార్కులు, చెరువులను రక్షించడానికి హైడ్రా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. స్థానిక సంస్థలతో సమన్వయం చేసుకొని హైడ్రా పనిచేస్తుందన్నారు. స్థానిక సంస్థల ద్వారా నోటీసులు ఇచ్చిన తర్వాతే అక్రమ కట్టడాలు కూల్చివేస్తున్నామని తెలిపారు. ఈ పిటిషన్‌కు విచారణర్హత లేదని, కొట్టివేయాలని కోరారు. 2014లో జన్వాడలో ఫాంహౌస్ ఏర్పాటు చేశారని, 2019లో ప్రదీప్ ఫామ్‌హౌజ్ కొనుగోలు చేసినట్టు పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. పదేళ్ల తర్వాత ఇప్పుడు ఫాంహౌస్ ఎందుకు కూల్చాలనుకుంటున్నారు? ఇన్నేళ్లుగా అధికారులకు ఎఫ్‌టీఎల్ గుర్తుకు రాలేదా? అని ఈ సందర్భంగా హైకోర్టు ప్రశ్నించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువుల ఎఫ్‌టీఎల్‌ను నోటిఫై చేస్తే ఆ వివరాలు ఇవ్వాలని సూచించింది. ప్రాథమికంగా నోటిఫై చేశామని.. తుది నివేదిక రూపొందించే పనిలో ఉన్నామని ఏఏజీ తెలిపారు. జన్వాడ ఫాంహౌస్ ఎఫ్‌టీఎల్‌కు సంబంధించిన వివరాలు కూడా సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది.

కాశ్మీర్ ఎన్నికలపై బీజేపీ దృష్టి

కిషన్‌రెడ్డి, రాంబాధవ్‌లకు ఎన్నికల బాధ్యతలు

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో పాటు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాం మాధవ్‌ను బీజేపీ అధిష్ఠానం జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్‌లుగా నియమించింది. ఈ మేరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఉత్తర్వులు జారీ చేశారు. జమ్మూ కశ్మీర్‌లో మూడు దశలు అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. సెప్టెంబర్ 18న తొలిదశ, 25న రెండోదశ, అక్టోబర్ ఒకటిన మూడో దశ ఎన్నికలు జరుగనుండగా.. అక్టోబర్ 4న ఫలితాలు వెల్లడవనున్నాయి. ఈ మేరకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ప్రకటన విడుదల చేశారు. జమ్మూ కశ్మీర్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాంమాధవ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలను ఎన్నికల ఇన్‌చార్జ్‌లుగా నియమించారని.. నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని పేర్కొన్నారు. మాధవ్ 2014-20 కాలంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. జమ్మూ కశ్మీర్, అసోం, ఇతర ఈశాన్య రాష్ట్రాల రాజకీయ వ్యవహారాలను నిర్వహించే బాధ్యత ఆయనది. సెప్టెంబర్ 26, 2020న పునర్వ్యవస్థీకరణలో భాగంగా బీజేపీ ఆయనను ప్రధాన కార్యదర్శి పదవి నుంచి తప్పించింది.

ఇందిరమ్మ రాజ్యం పేదోళ్ల రాజ్యం

ఖమ్మం,నేటిధాత్రి:
నేలకొండపల్లిని ప్రముఖ పర్యాటకంగా అభివృద్ధి చేయాలన్నదే తమ లక్ష్యమని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలకు భక్తరామదాసు గురించి తెలియజేయాలన్నదే ఇక్కడి వారి లక్ష్యమన్నారు. జిల్లాలోని నేలకొండపల్లి మండల కేంద్రంలోని భక్త రామదాస ధ్యాన మందిర ఆడిటోరియాన్ని శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. భక్తరామదాసు ఇక్కడే జన్మించారని..ఆయన జన్మస్థలాన్ని యావత్ ప్రపంచానికి తెలియజేయాలని అన్నారు. ఆడిటోరియం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మూడు కోట్ల రూపాయలతో ఆడిటోరియం నిర్మాణం చేసినట్లు చెప్పారు. ఇక్కడ ప్రశాంతత కనిపిస్తుందని.. బౌద్ధ స్థూపాన్ని పరిశీలించామన్నారు. ప్రపంచంలో మూడో అత్యంత పెద్ద బౌద్ధ స్తూపం నేలకొండపల్లిలో ఉందని తెలిపారు. ధ్యాన మందిరం ఎలా అభివృద్ధి చేయాలో నిపుణులతో చర్చిస్తామన్నారు. భక్తరామదాసు ప్రజల శ్రేయస్సు కోసం పని చేశారన్నారు. మార్పు రావాలని తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నామన్నారు. శ్రీరామచంద్రునికి ఆలయం కట్టేందుకు భక్తరామదాసు ఎన్ని ఇబ్బందులు పడ్డారో తెలుసన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఇందిరమ్మ రాజ్యం పేదోళ్ల రాజ్యమని అన్నారు. భక్తరామదాసు ఈ ప్రభుత్వానికి ఆదర్శమని చెప్పుకొచ్చారు. ప్రజలకు చెప్పిన ప్రతి మాటను నెరవేరుస్తామని... అభివృద్ధి సంక్షేమం రెండూ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

నాకు సొంత ఫామ్‌హౌజ్‌లు లేవు

జన్వాడ ఫామ్ హౌస్ లీజు మాత్రమే

భారత రాష్ట్ర సమితి
తెలంగాణ భ హైదరాబా

హైదరాబాద్,నేటిధాత్రి:
జన్వాడ ఫామ్ హౌస్ అక్రమంగా ఉంటే కూల్చేందుకు తనకు ఎలాంటి అభ్యంతరం లేదని, అది కేవలం తాను లీజుకు మాత్రమే తీసుకున్నానని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. కూల్చివేస్తారంటూ జరుగుతున్న ప్రచారంపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం హైదరాబాద్‌లో స్పందించారు. తన పేరుతో ఫామ్ హౌస్ లేదని ఆయన స్పష్టం చేశారు. తన మిత్రుడికి చెందిన ఫామ్ హౌస్‌ను తాను లీజుకు తీసుకున్నానని తెలిపారు. గత కొన్ని నెలలుగా తాను అక్కడే నివసిస్తున్నట్లు చెప్పారు. జన్వాడలోని ఈ ఫామ్ హౌస్ నిబంధనల ప్రకారం లేకుంటే తానే దగ్గరుండి కూలగొట్టిస్తానని కేటీఆర్ పేర్కొన్నారు. ఎఫ్ టీ ఎల్ పరిధిలో ఈ ఫామ్ హౌస్ నిర్మించి ఉంటే.. దానిని కూల్చివేస్తే తనకు ఎలాంటి అభ్యంతరం లేదని కుండ బద్దలు కొట్టారు. కాంగ్రెస్ పార్టీ మంత్రులు, సీనియర్ నేతలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కెవిపి రామచంద్రరావు, మహేందర్ రెడ్డి, గుత్తా సుఖేందర్ రెడ్డి, మధు యాష్కీ తదితరులకు ఫామ్ హౌస్‌లున్నాయన్నారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి ఫామ్ హౌస్ ఎక్కడ ఉందో కూడా తాను చూపిస్తానని ఈ సందర్భంగా కేటీఆర్ స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫామ్ హౌస్.. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఎలా ఉందని కేటీఆర్ సందేహం వ్యక్తం చేశారు. పొంగులేటి సోదరుడు ప్రస్తుతం అదే ఫామ్ హౌస్‌లో ఉంటున్నారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.. తన ఫామ్ హౌస్ ఎఫ్‌టీఎల్ పరిధిలోనే నిర్మించారా? అంటూ కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. బఫర్ జోన్‌లోని కానీ, ఎఫ్‌టీఎల్‌లో కానీ తనకంటూ ఎలాంటి ఫామ్ హౌజ్ లేదు.. మీరు చెప్తున్న ఆ ఫామ్ హౌజ్ తన స్నేహితుడిది అని కేటీఆర్ స్పష్టం చేశారు. తన స్నేహితుడి ఫామ్ హౌజ్ ఎఫ్‌టీఎల్ లేదా బఫర్ జోన్‌లో ఉంటే నేనే దగ్గర్నుండి కూలగొట్టిస్తా. నో ప్రాబ్లం.. మంచి జరుగుతున్నప్పుడు అందరం ఆహ్వానించాల్సిందే. కానీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఒక్కటే అడుగుతున్నాను. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో మంత్రులు, పెద్ద పెద్ద కాంగ్రెస్ నేతలు కట్టిన రాజభవనాల సంగతి ఏంది..? నా స్నేహితుడి ఫామ్ హౌజ్‌ను మరి జూమ్‌లు పెట్టి తీస్తున్నారు.. అవి సోషల్ మీడియాలో కనబడుతున్నాయి. కానీ చెరువుల్లో కట్టుకున్న మంత్రుల ఫామ్ హౌజ్‌ల సంగతి ఏంది..? చెరువుల్లో కట్టుకున్న బడా కాంగ్రెస్ నాయకుల ఫామ్ హౌజ్‌లు కూలగొట్టే దమ్ము హైడ్రాకు లేదా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో కట్టుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కేవీపీ రామచంద్రరావు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మధు యాష్కీ వీళ్ళందరి ఫామ్ హౌజ్‌ల దగ్గరికి వెళ్ళి కూలగొడదాం. వీరితో పాటు రేవంత్ రెడ్డిది కూడా ఫామ్ హౌస్ ఉంది. సీఎం ఫామ్ హౌజ్ గురించి శాటిలైట్ మ్యాప్‌లను కూడా మీడియాకు పంపిస్తాను చూసుకోండి. నా పేరు మీద ఫామ్ హౌజ్‌ ఉన్నట్లు మీడియాలో ఏవేవో కథనాలు రాస్తున్నారు. కానీ స్పష్టంగా చెబుతున్నా.. నా పేరు మీద ఏ ప్రాపర్టీ లేదు. నేను లీజు మీద ఉన్నాను. ఒక వేళ తప్పు జరిగితే.. దగ్గరుండి కూల్చివేయించేందుకు సహకరిస్తాను. ఇక హైడ్రానో.. అమీబానో ఉంది కదా.. దాని తీసుకొని అక్కడ్నుంచి నేరుగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నుంచి మొదలు పెడుదాం. వాళ్ల తమ్ముడు కూడా అక్కడే ఉన్నాడు. అన్నీ ఒక్కటే రోజు కూలగొడుదాం.. ప్రజలకు పారదర్శకంగా ఉందాం. ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకున్నా నాకు ఎలాంటి ఇబ్బంది, అభ్యంతరం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

ముందు మంత్రుల ఫామ్ హౌస్‌ల కూల్చివేతతోనే వీటిని ప్రారంభించాలని రేవంత్ రెడ్డి సర్కార్‌ను మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. మరోవైపు జన్వాడలో ఫామ్ హౌస్ కూల్చవద్దంటూ హైకోర్టులో బుధవారం పిటిషన్ దాఖలైంది. బీఆర్ఎస్ నేత ప్రదీప్ రెడ్డి ఈ పిటిషన్ దాఖలు చేశారు. హైదరాబాద్ నగర శివారుల్లో పలువురు రాజకీయ నేతలు, ప్రముఖులు ఫామ్ హౌస్‌లు నిర్మించుకున్నారు. వీటిపై హైడ్రా ఫోకస్ పట్టింది. ఈ ఫామ్ హౌస్‌లు నిబంధనల మేరకు నిర్మించారా? లేక 111 జీవోను ఉల్లంఘించారా? అనే కోణంలో ఓ వైపు హైడ్రా, మరోవైపు ఇరిగేషన్ అధికారులు దృష్టి సారించి.. వివరాలు సేకరిస్తున్నారు. ఓ వేళ నిబంధనలు పట్టించుకోకుండా నిర్మిస్తే... వాటిని కూల్చివేసేందుకు ఐపీఎస్ అధికారి ఎ.వి.రంగనాథ్ సారథ్యంలో 'హైడ్రా' తన పని తాను చేసుకొంటూ ముందుకు వెళ్తుందనే ఓ చర్చ సైతం సాగుతుంది.

ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా టీ సేఫ్ యాప్

మహిళల్లో ఉన్న అభద్రత భావాన్ని పోగొట్టేలా ప్రత్యేక చర్యలు చేపడుతాం : మంత్రి సీతక్క

హైదరాబాద్,నేటిధాత్రి:
మహిళల్లో ఉన్న అభద్రత భావాన్ని పోగొట్టేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మంత్రి సీతక్క తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... మహిళలకు రక్షణ, సామాజిక భద్రత కల్పించేలా తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. శిక్ష, శిక్షణ ఏకకాలంలో అమలైతేనే క్రైమ్ రేట్ తగ్గుతుందన్నారు. మహిళల మీద దాడులు జరిగితే సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మాయిలను, మహిళలను గౌరవించేలా ప్రజల్లో అవగాహన పెంచుతామన్నారు. మహిళలపై హింస పెరగడానికి డ్రగ్స్, గంజాయి కూడా కారణమవుతున్నాయన్నారు. వాటి కట్టడి కోసం ఇప్పటికే ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టిందన్నారు. మత్తు బానిసలపై నిఘా పెంచుతామన్నారు. ఆస్పత్రుల్లో పని చేసే డాక్టర్లు కూడా అభద్రతాభావంలో ఉండటం బాధాకరమన్నారు. మహిళా డాక్టర్లకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. మంత్రులు, ఉన్నతాధికారులతో త్వరలో కోర్ కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని శాఖల్లో త్వరలో ఉమెన్ సేఫ్టీ కమిటీలు వేస్తామన్నారు. మహిళా భద్రత కోసం ప్రతి శాఖకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. “అమ్మాయిలు మహిళల భద్రత మీ బాధ్యత అని అన్ని విద్యాసంస్థలకు తెలియ చెబుతాం” అని అన్నారు. అమ్మాయిలను, మహిళలను గౌరవించేలా పాఠశాలల్లో పాఠాలు బోధిస్తామన్నారు. పబ్లిక్ ప్లేసుల్లో ఆసుపత్రిలో సీసీ కెమెరాలను పెంచేలా చర్యలు చేపడతామన్నారు. మహిళా భద్రత కోసం తమ ప్రభుత్వం ప్రారంభించిన టీ సేఫ్ యాప్ బాగా పనిచేస్తుందన్నారు. టీసేఫ్ యాప్ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారిందన్నారు. ఈ యాప్‌ను ప్రారంభించేందుకు ఏడు రాష్ట్రాలు ముందుకొచ్చా యన్నారు. టీసేఫ్ యాప్‌కు మరింత ప్రచారం కల్పిస్తామన్నారు. ఆటోలు, క్యాబుల్లో టీ సేఫ్ నెంబర్లను ప్రచారం చేస్తామన్నారు. మహిళా భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర నివేదికను త్వరలో సీఎంకు సమర్పిస్తామని మంత్రి సీతక్క వెల్లడించారు.

రేవంత్ చిల్లర భాషతో అటెన్షన్ డైవర్ట్

మేం రైతుల పక్షాన రణం చేస్తామన్న కేటీఆర్

హైదరాబాద్,నేటిధాత్రి:
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిల్లర భాషపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. సీఎం ఏదో ఒక చిల్లర భాష మాట్లాడి అటెన్షన్ డైవర్ట్ చేయడానికి చూస్తారని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి ఒక టాక్టిక్ అలవాటైంది. అది అటెన్షన్, డైవర్షన్ టాక్టిక్. ఏదో చిల్లర భాష, బజారు భాష మాట్లాడాలి. దాని వైపు దృష్టి మరల్చాలి. దరిద్రం ఏందంటే ఆయనే మాట్లాడే బూతు మాటలు, కేసీఆర్‌ను తిట్టినవి చూపించి పైశాచిక ఆనందం పొందే కొన్ని మీడియా సంస్థలు ఉన్నాయి.. అదో రోగం ఉంది కొన్ని మీడియా సంస్థలకు. ఎందుకంటే వాళ్లకి తెలంగాణ ఇష్టం లేదు.. తెలంగాణ అస్తిత్వం ఇష్టం లేదు అని కేటీఆర్ తెలిపారు. ఇక కేసీఆర్‌ను తిడితే సంకలు గుద్దుకుంటూ, బాగా తిట్టిండు అని సంబురపడే కొందరు సన్నాసులకు చెబుతున్నాను.. మేం అటెన్షన్ డైవర్ట్ కాము. మేం బరాబర్ రైతులతోనే ఉంటాం. కానీ ఇష్యూస్ డైవర్ట్ చేయడానికి రేవంత్ రెడ్డి ఎంత చిల్లరగా మాట్లాడిన, ఎంత బజారు భాష మాట్లాడిన, తన వికృత స్వరూపాన్ని ఎంత బయట పెట్టుకున్నా.. మేం రైతుల కోసమే రణం చేస్తాం. రైతులతోనే ఉంటాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

చర్యలు అవసరం

MONKEYPOX
(MPXV) TEST

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
మంకీపాక్స్ వేగంగా వ్యాపిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా వైరస్ ప్రబలుతోంది. పొరుగుదేశాల్లోనూ కేసులు నమోదవడంతో... కేంద్రం మరింత అప్రమత్తమైంది. దాయాది దేశం పాకిస్తాన్‌లో నాలుగు కేసులు నమోదయ్యాయి. అంతేకాదు.. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోనూ ఒక ఎంపాక్స్ కేసు వెలుగుచూసింది. సౌదీ నుంచి పీఓకే కి వచ్చిన ఒక వ్యక్తిలో మంకీపాక్స్ లక్షణాలు కనిపించాయి. దీంతో.. కేంద్రం హైఅలర్ట్ ప్రకటించింది. ఎయిర్‌పోర్టులు, దేశ సరిహద్దుల్లో ముమ్మర తనిఖీలు చేపడుతోంది. ఎంపాక్స్‌పై ప్రపంచ ఆరోగ్య సంస్థ ఊరటనిచ్చే విషయం చెప్పింది. కోవిడ్‌లా... మంకీపాక్స్ ప్రమాదకర వైరస్ కాదని తెలిపింది. ఈ వైరస్ వ్యాపిని నియంత్రించే అవకాశాలు ఉన్నాయిని చెప్పింది. కోవిడ్ సమయంలో వ్యవహరించినట్టే.. ఎంపాక్స్ విషయంలోనూ అప్రమత్తంగా ఉంటే సరిపోతుందని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రకటించింది. ముందస్తు జాగ్రత్తలు తీసుకుని.. వైరస్ వ్యాప్తిని కట్టడి చేయగలిగితే.. ఎంపాక్స్‌ను కూడా తరిమేయొచ్చని చెప్పింది ప్రపంచ ఆరోగ్య సంస్థ. మంకీపాక్స్ లక్షణాలతో వచ్చే ప్రయాణికుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తోంది. దేశంలో ఎంపాక్స్ కేసులు బయటపడితే.. చికిత్స కోసం మూడు ఆస్పత్రులను నోడల్ వైద్య కేంద్రాలుగా ప్రకటించారు. వాటిలో ఢిల్లీలోని రామ్‌మనోహర్ లోహియా ఆస్పత్రి ఒకటి. రెండోది సఫ్దర్‌గంజ్ ఆస్పత్రి, మూడోది లేడీ హార్డింగ్ హాస్పిటల్. ఈ ఆస్పత్రుల్లో.. మంకీపాక్స్‌కు చికిత్స అందించనున్నారు. అందు కోసం ఐసోలేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రాల్లోనూ నోడల్ కేంద్రాలను గుర్తించి... ఎంపాక్స్‌ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కేంద్రం సూచించింది. భారత్ దేశంలో గతంలో ఎంపాక్స్ కేసులు నమోదయ్యాయి. అయితే... ప్రపంచ వ్యాప్తంగా వైరస్ ప్రబలుతున్న ఈ దశలో కొత్తగా ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. గత ఏడాది జులై నాటికి.. దేశంలో 27 మంకీపాక్స్ కేసులు ఉన్నాయని... పార్లమెంట్‌లో నాటి కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి సింగ్ బఘేల్ ప్రకటించారు. ఈ 24లో... 15 కేసులు ఢిల్లీలో... 12 కేసులు కేరళలో ఉన్నట్టు చెప్పారు. అయితే... ఇప్పుడు మళ్లీ వైరస్ విజృంభిస్తోంది. ఎంపాక్స్ ప్రమాదకరంగా మారిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఈ క్రమంలో.. దేశంలో మళ్లీ ఎంపాక్స్ కేసులు విజృంభించే అవకాశాలు ఉన్నాయి. అందుకే కేంద్రం అలర్ట్ అయ్యింది. వ్యాధి లక్షణాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని... వైరస్‌ను ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఫోకస్ పెట్టింది.

దేశంలో వైరస్ వ్యాపి కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఎయిర్‌పోర్టుల్లో ప్రయాణికుల ట్రావెల్ హిస్టరీని నమోదు చేయడం చాలా అవసరం. ముఖ్యంగా.. ఎంపాక్స్ కేసులు ఎక్కువగా ఉన్న దేశాల నుంచి వచ్చే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. వాళ్లలో ఎవరికైనా ఎంపాక్స్ లక్షణాలు అంటే... జ్వరం, ఒంటిపై దద్దుర్లు వంటిని ఉన్నాయేమో టెస్ట్ చేయాలని. అందుకు.. ఎయిర్‌పోర్టుల్లో టెస్టింగ్ సెంటర్లు పెంచాలి. మంకీపాక్స్ సోకిన వాళ్లకు కనిపించే ముఖ్యమైన లక్షణం ఒంటిపై దద్దుర్లు. జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, కండరాల నొప్పులు, వెన్నునొప్పి, మనిషి బలహీనపడటం, రోగ నిరోధక శక్తి తగ్గడం వంటివి ఉంటాయి. ఒంటిపై దద్దుర్లు పండుగా మారి... చీముతో నిండిన గాయంగా మారుతుంది. పుండ్ల మానిపోయి కొత్త చర్మం ఏర్పడే వరకు.. ఈ వ్యాధి ఇతరకు వ్యాపించే అవకాశం ఉంటుంది. కొంతమందిలో ఒంటిపై దద్దుర్లు ముందుగా కనిపిస్తే... మరికొందరిలో మరో లక్షణం బయటపడుతుంది. వ్యాధి సోకిన వారికి సన్నిహితంగా ఉంటే... వారిలో వారం రోజుల్లో వైరస్ లక్షణాలు కనిపిస్తాయి. కొంతమందిలో 21 రోజుల్లో కూడా కనిపించవచ్చు. వైరస్ సోకిన తర్వాత రెండు నుంచి నాలుగు వారాల పాటు.. వ్యాధి లక్షణాలు ఉంటాయి.

రాఖీ పండుగకు టీజీఎస్ఆర్టీసీ రికార్డు..

వరుసగా మూడు రోజులు 100 శాతం ఆక్యుపెన్సీ నమోదు

హైదరాబాద్,నేటిధాత్రి:
రాఖీ పండుగ సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ గత రికార్డులు అన్నింటినీ తిరగరాసిందని ఆ సంస్థ ఎండీ సజ్జనార్ తెలిపారు. ఈ నెల 18, 19, 20వ తేదీల్లో రికార్డుస్థాయిలో 1.74 కోట్ల మందిని క్షేమంగా గమ్యస్థానాలకు సంస్థ చేరవేసిందని వెల్లడించారు. వరుసగా మూడు రోజులు సంస్థలో 100 శాతానికి పైగా ఆక్యూపెన్సీ రేషియో(ఓఆర్) నమోదైందని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాఖీ ఒక్క రోజే 63 లక్షల మంది తమ బస్సుల్లో రాకపోకలు సాగించారని గుర్తు చేశారు. మూడు రోజుల్లో 1.07 కోట్ల కిలోమీటర్ల మేర ఆర్టీసీ బస్సులు తిరిగాయని తెలిపారు. గత ఏడాది రాఖీ పౌర్ణమి నాడు 21 డిపోలు 100 శాతానికి పైగా ఆక్యూపెన్సీ రేషియో (ఓఆర్) నమోదవ్వగా.. ఈసారి 97 డిపోలు ఆ మైలురాయి దాటాయని పేర్కొన్నారు.

రాఖీ ఆపరేషన్స్, మెరుగైన పనితీరుపై క్షేత్ర స్థాయి అధికారులతో టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం బుధవారం ప్రత్యేకంగా సమావేశమైంది. హైదరాబాద్ బస్ భవన్ నుంచి వర్చువల్‌గా జరిగిన ఈ సమావేశంలో టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ.. రాఖీ పండుగ సందర్భంగా సంస్థలోని ప్రతి ఒక్కరూ అద్భుతంగా పనిచేశారని కొనియాడారు. భారీ వర్షాల్లోనూ నిబద్దత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేశారని ప్రశంసించారు.

అత్యధిక ఆక్యూపెన్సీ రేషియో(ఓఆర్) నమోదు చేసిన మహబుబ్‌నగర్, నల్లగొండ, మెదక్, వరంగల్, కరీంనగర్ రీజియన్ల ఆర్ఎంలను సజ్జనార్ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే, గజ్వేల్-ప్రజ్ఞాపూర్, హుజూరాబాద్, దుబ్బాక, కల్వకుర్తి, ముషీరాబాద్, దేవరకొండ, తొర్రూర్, నార్కట్‌పల్లి, షాద్‌నగర్ డిపోలు అత్యధిక ఓఆర్‌ను నమోదు చేశాయని, ఆయా డీఎంలకు, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పనితనాన్ని యాజమాన్యం గుర్తిస్తుందని, రాఖీ పౌర్ణమి ఆపరేషన్స్‌లో మెరుగైన పనితీరును కనబరిచిన వారికి త్వరలోనే రివార్డులను అందజేస్తుందని సజ్జనార్ తెలిపారు. టీజీఎస్ఆర్టీసీని ఆదరిస్తూ.. వెన్నుదన్నుగా నిలుస్తోన్న ప్రయాణికులు అందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999